# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 05 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 211 | పేజీలు 09 | వెల : 6/-


# కాంగ్రెస్‌వి 420 హామీలు

**60 రోజులైనా 6 గ్యారంటీలకు దిక్కులేదు**

**100 రోజుల్లో అమలు చేయకపోతే బొంద పెడతాం**

**'మల్కాజిగిరి'లో కాంగ్రెస్‌ను మడతపెట్టి కొట్టుడే : ఉప్పల్, మల్కాజిగిరి విజయోత్సవ సభల్లో కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అసెంబ్లీ ఎన్నికల సమయలో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి దాదాపు 60 రోజులైనా ఇచ్చిన ఆరు గ్యారంటీలకు దిక్కులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. 100 రోజుల్లో ఈ హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను బొంద పెడతామని హెచ్చరించారు. ఆదివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించిన ఉప్పల్, మల్కాజిగిరి విజయోత్సవ సభల్లో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ఉప్పల్‌లో జోష్ చూస్తుంటే, అధికారంలో బీఆర్ఎస్ ఉందా.. కాంగ్రెస్ ఉందా.. అర్థం కావడం లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 'మల్కాజిగిరి'లో బీఆర్ఎస్‌దే గెలుపని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మడతబెట్టి కొట్టుడే అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను

మిగతా 9లో..




## వెళ్ళిపోతున్నాం క్షమించండి..



9లో..

## సబ్సిడీ గ్యాస్, ఉచిత విద్యుత్‌కు మంత్రివర్గం ఆమోదం



**8 నుంచి అసెంబ్లీ.. కులగణనకూ ఓకే**

**వాహన రిజిస్ట్రేషన్లు 'టీజీ'గా మార్పు**

**తెలంగాణతల్లి విగ్రహం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు**

**రాష్ట్రగీతంగా అందెశ్రీ రాసిన 'జయజయహే తెలంగాణ'**

**సత్ప్రవర్తన ఖైదీలకు క్షమాభిక్ష**

**సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ కీలక నిర్ణయాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సబ్సిడీ గ్యాస్, ఉచిత విద్యుత్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాల అమలును మంత్రివర్గం ఆమోదించింది. ఈనెల 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది. పై రెండు హామీల అమలును అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రకటిస్తారు. దానితో పాటు పలు కీలక నిర్ణయాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. 8 నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తొలిరోజు గవర్నర్ ప్రసంగం, ఆ తర్వాత ధన్యవాద తీర్మానం ఉంటాయి. మరుసటి రోజు ఆర్థిక మంత్రి శాసనసభలో ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధరబాబు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో కులగణన చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందనీ, దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ఖరారు చేస్తామని తెలిపారు. అలాగే రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రస్తుత మంత్రివర్గ సమావేశంలో బీజం పడిందనీ, వ్యవసాయశాఖలో ఖాళీగా ఉన్న విస్తరణ అధికారుల (ఏఓ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ల ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. గత పాలనలోని రాచరిక పోకడలను తుడిచేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేయాలని నిర్ణయించామన్నారు. వాహన రిజిస్ట్రేషన్ల కోసం గతంలో కేంద్రం ప్రకటించిన గెజిట్ ప్రకారం ఇకపై 'టీజీ' పేరుతో రిజిస్ట్రేషన్లు జరుగుతాయని చెప్పారు. కేంద్ర గెజిట్‌ను ఉల్లంఘిస్తూ గత ప్రభుత్వం 'టీఎస్' పేరుతో రిజిస్ట్రేషన్లు చేసిందన్నారు. రాష్ట్ర అధికారిక గీతంగా ప్రముఖ కవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ప్రకటించారు. కొడంగల్ ప్రాంత అభివద్ధి సంస్థను ఏర్పాటు చేసేందుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే రాష్ట్ర నూతన హైకోర్టు భవన నిర్మాణం కోసం వంద ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు.

# రండి తేల్చుకుందాం..!

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్.. అసెంబ్లీలో చర్చకు రెడీ



**ఆయన హయాంలోనే ప్రాజెక్టుల అప్పగింత**

**ఉమ్మడి రాష్ట్రం కంటే గత పదేండ్లలోనే ఎక్కువ నష్టం**

**నీటివాటాలు తేలేవరకు.. కేఆర్ఎంబీకి అప్పగించం**

**ఎంతసేపైనా మాట్లాడండి.. ఒక్క నిమిషం కూడా మైక్ కట్ చేయం**

**అన్ని ఆధారాలున్నాయి.. వాటిని ప్రజల ముందు పెడతాం**

**నీటిపారుదల ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేస్తామని వెల్లడి**

**గత సర్కారు కృష్ణా ప్రాజెక్టులను ఎడారి చేసింది: ఉత్తమ్**

**కేసీఆర్ నల్లగొండకు వెళ్లేముందు అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలి.**

**ఆయనకు ఎంత సమయం కావాలంటే అంత కేటాయిస్తాం.**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే విషయంలో హరీశ్‌రావు, కేటీఆర్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పులన్నీ వాళ్లు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పునర్విభజన చట్టం నుంచే తెలంగాణకు అన్యాయం చేస్తూ వచ్చారన్నారు. ఆదివారం సచివాలయంలో సాగు నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, అటవీపర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మీడియాతో మాట్లాడారు. 'కేంద్రం తనను అడిగే విభజన చట్టంలోని ప్రతి అంశం రాసిందని కేసీఆరే చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్‌పై వేయాలని చూస్తున్నారు. విభజన చట్టం ప్రకారమే కృష్ణా, గోదావరిపై ఉన్న ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించడం జరిగింది. కృష్ణానదిలో 811 టీఎంసీల నీటిని ఇరు రాష్ట్రాలు పంచుకోవాలనే విషయమై కేంద్రం కమిటీ వేసింది. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు ఇవ్వాలని ప్రతిపాదించారు. దానికి అప్పటికే సీఎం కేసీఆర్, అధికారులు అంగీకరించారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి ఇస్తున్నట్టు 2022లో సంతకాలు చేశారు. కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ నిర్వహణకు 2023 బడ్జెట్‌లోనే రూ. 400 కోట్లు కేటాయించారు. రాష్ట్ర విభజన చట్టం ఆమోదం పొంది నప్పుడు ప్రాజె క్టులపై కేసీఆర్ పార్లమెంటులో ప్రశ్నించ లేదు. ఇప్పుడు కృష్ణాలో 50 శాతం నీటి వాటా కావాలని మాట్లాడు తున్నారు. కేసీఆర్, హరీశ్‌రావు ముఖ్య మంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రులుగా ఉన్నప్పుడే కేంద్రా నికి అప్పగించారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగిస్తున్నదని అబద్దాలు చెబుతున్నారు" అని సీఎం పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ పాలనలో అధిక నిర్లక్ష్యం

"రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఏనిమిది టీఎంసీలు



తరలించడానికి ఏపీసీఎం జగన్ ప్రణాళిక వేశారు. అందుకు కేసీఆర్ అనుమతిచ్చారు. ఈ మేరకు 5 మే , 2022న జీవో ఇచ్చారు. గతంలో చంద్రబాబు హయాంలో ముచ్చుమర్రి కట్టారు. 800 అడుగుల వద్ద నీటి తరలింపునకు ప్రయత్నించారు. దానికీ కేసీఆర్ సహకరించారు. గతంలో కృష్ణా నది ప్రాజెక్టులపై ఆధిపత్యం తెలంగాణ చేతిలో ఉండేది. కానీ, చంద్రబాబు, జగన్ ఒత్తిళ్లకు కేసీఆర్ లొంగిపోయారు. పదవులకోసం పెదవులు మూసుకున్నారు. కమీషన్లకు లొంగారు. వంగారు. జలదోపిడీకి పాల్పడ్డారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తిచేసి ఉంటే 10 లక్షల ఎకరాలకు నీరు అందేది. ఉమ్మడి ఏపీలో ఉన్నప్పటి కంటే ఎక్కువ నిర్లక్ష్యం కేసీఆర్ హయాంలోనే జరిగింది. ఏపీ ప్రాజెక్టులను అడ్డుకోకుండా కేసీఆర్ పదేండ్లు అదికారంలో ఉండి ఏం చేశారు" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

### ప్రాజెక్టులపై శ్వేతపత్రం

కేఆర్ఎంబీ సమావేశం మినిట్స్ తప్పు రాశారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. దీనిపై జనవరి 27న మన సాగు నీటిశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా సవరించాలని కోరుతూ లేఖ రాశారనీ, తెలంగాణ నీటి హక్కుల కోసం మేం కొట్లాడుతున్నామనీ, కేసీఆర్ జనంలోకి వచ్చేందుకు మొహం చెల్లక మాయమాటలు చెబుతున్నారని సీఎం విమర్శించారు. నాగార్జునసాగర్ డ్యామ్‌ను జగన్ ఆక్రమిస్తే కేసీఆర్ స్పందించలేదన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేస్తామని చెప్పారు.

### కేసీఆర్ సపోర్టుతోనే జగన్ ఆ పని చేశారు

కష్ణా పుట్టిన ప్రాంతం నుంచి ఆ నది పారే వరకు ఉన్న ప్రాజెక్టులన్నీ ఆ బోర్డు పరిధిలోకి తేవాలని కేంద్ర మంత్రికి చెప్పామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలం గాణలో ఉన్న నాగార్జునసాగర్‌ను ఏపీ సీఎం జగన్ పోలీసులు తుపాకులతో చుట్టుముడితే కేసీఆర్ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ధనదాహం వల్లే కష్ణా నది జలాలు తరలిపోయాయి. రోజుకు 14 టీఎంసీల నీళ్లను తెలంగాణకు రాకుండా దోచుకెళ్లారు. దారి దోపిడీ, జల దోపిడీ జరగడానికి కారణం కేసీఆరే. ఆయన సపోర్టుతోనే పోతిరెడ్డి పాడు పేరుతో ఒక పొక్క, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో రెండవ పొక్క, ముచ్చుమర్రి పేరుతో మూడవ పొక్క పెట్టారని ఆరోపించారు. పోతిరెడ్డిపాడును ఎందుకు అడ్డుకోలేదు? పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ముందుకు సాగకుండా ఏపీ సీఎం జగన్ స్టే తెచ్చారని సీఎం రేవంత్ విమర్శించారు. "2004లో టీఆర్ఎస్ నుంచి నాయిని నర్సింహారెడ్డి కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్నారు. పోతిరెడ్డిపాడును విస్తరించినప్పుడు కేంద్రంలో కేసీఆర్, అలే నరేంద్ర మంత్రులుగా వ్యవహరించారు. జనవరి 14, 2020 నాడు కేసీఆర్ ఇంటికి జగన్ వచ్చి కష్ణా జలాలపై ఆరు గంటలు రివ్యూ చేయలేదా? రాయలసీమకు నీటిని తరలించుకోవడానికి కేసీఆర్ గ్రీన్ సిగల్ ఇచ్చారు. కేసీఆర్ కేవలం కమీషన్లకు లొంగిపోయి జగన్‌తో చీకటి ఒప్పందాలు చేసుకున్నారు. కష్ణానదిపై ఉన్న 15 ప్రాజెక్టులను.. కేఆర్ఎంబీకి అప్పగిస్తామని 2022 మే 27 నాడు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదా?అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పునర్విభజన చట్టంలోని సెక్షన్ 84, 85, 86, 87, 88, 89 మేరకు కేంద్ర ప్రభుత్వానికి సరెండర్ చేయడానికి గత ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంది. కష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టుల వ్యవహారం అంతా గత ప్రభుత్వం కేంద్రానికి అప్పజెప్పింది. ఫిబ్రవరి 2 , 2014 నాడు ఆమోదం జరిగిన సమయంలో కేసీఆర్ ఎంపీగా ఉన్నారు. ఈ చట్టానికి బీఆర్ఎస్ ఓట్లేసి మద్దతు తెలిపింది. దీనికి బాధ్యత కేసీఆర్, కేశవరావులదే' అని సీఎం వ్యాఖ్యానించారు. తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిన దుర్మార్గుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్, హరీష్ రావు, ఇంజినీర్ మురళీధర్‌రావు ఈ నిర్ణయంపై సంతకాలు పెట్టారని రేవంత్‌రెడ్డి అన్నారు.

### కేఆర్ఎంబీకి అప్పగించం:ఉత్తమ్

ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. 'ప్రాజెక్టుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వలేదు..ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ తెలంగాణను సర్వనాశనం చేశారు..దీనిపై ఆయనకు మాట్లాడే హక్కే లేదు..జగన్, కేసీఆర్ ఏకాంత చర్చల్లో ఏం కుట్ర చేశారో ? ఎత్తిపోతల ద్వారా జగన్ రోజుకు ఎనిమిది టీఎంసీల నీటిని తీసుకెళ్తుంటే, కేసీఆర్ కేవలం రెండు టీఎంసీల కోసం రూ. లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టులను నిర్మించాడు" అని విమర్శించారు.

### రండి తేల్చుకుందాం..!

అసెంబ్లీ సమావేశాలపై

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 05-02-2024
2

## ఆపరేషన్ నిమిత్తమై మహిళకు ఓ నెగెటివ్ రక్తం సకాలంలో అందజేత



**- రక్తదాతను అభినందించిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రయివేటు ఆసుపత్రిలో ఆపరేషన్ నిమిత్తమై లక్ష్మి (42) మహిళకు అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిది కేంద్రాలలో లభించకపోవడంతో రెడ్డిపేట్ గ్రామానికి చెందిన ప్రశాంత్ గౌడ్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేసారు. ప్రాణదాతగా నిలిచాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంతో మంది రక్తదాతలు ప్రతిరోజు ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం జరుగుతుందని, రక్తదానం చేసిన ప్రతి రక్తదాత ప్రాణదాతనే అని అన్నారు. యువకులు రక్తదానం పట్ల అవగాహనను పెంచుకొని ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదాత ప్రశాంత్ గౌడ్ కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందనలు తెలియజేశారు.

# ఏ గౌడ కులస్తునికి కష్టం వచ్చినా ముందుంటా

**గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లాలోని ఏ మండలం, ఏ గ్రామంలో అయినా గౌడ కులస్తులకు కష్టం వస్తే తనకు తెలియగానే వారి సమస్యను పరిష్కరించేందుకు ముందు ఉంటానని గౌడ సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పల్లె రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల రోడ్‌లో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన గౌడ కులస్తుల సమక్షంలో, గౌరవ అధ్యక్షులు మోతే బాలరాజు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో అగ్రకులాల నాయకులు వారికి తొత్తులుగా ఉండే వారిని రాజకీయంగా ఎదగనివ్వకుండా గౌడ కులస్తులను అనగ తొక్కుతున్నారని, గౌడ కులంలో నుండే ఇద్దరు ఓ పార్టీలో ఉంటే, మరో ఇద్దరు, ఇద్దరు మరో పార్టీలో ఉంటూ కలిసి ఉండడం లేదని దీంతో రాజకీయంగా మనం ఎదగలేకపోతున్నామన్నారు. మన కుల వృత్తి అయిన కళ్ళు అమ్మకాన్ని బూచిగా చూపెడుతూ మనలని రాజకీయంగా ఎదగనివ్వడం లేదన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలా అర్జున్ గౌడ్ మాట్లాడుతూ ఈ నూతన కమిటీ ప్రతి గౌడ కులస్తులకు న్యాయం చేసే విధంగా పనిచేస్తుందని రాష్ట్ర నాయకులను, జర్నలిస్టులను, న్యాయవాదులను కలుపుకొని గౌడ కులస్తులకు న్యాయం చేస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కమిటీ చేసే పనులు భావితరాలకు గుర్తుండే విధంగా కృషి చేయడం జరుగు తుందని, నూతన కమిటీ నాయకులు అన్నారు. అధ్యక్షులుగా పల్లె రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా టి. బాలా అర్జున్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంబోతుల లింగ గౌడ్, కోశాధికారిగా రామ చంద్ర గౌడ్, ఉపాధ్యక్షులుగా బి. శంకర్ గౌడ్, కే. నర్సాగౌడ్, బి. యాద గౌడ్, ఎం. భూమా గౌడ్, సాయ గౌడ్, ఎం దశా గౌడ్, కార్యదర్శిలుగా అంకన్న గారి నాగరాజుగౌడ్, ధర్మగోని రాజా గౌడ్, బండారి సాయిరాం గౌడ్ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకొని, ప్రత్యేక ఆహ్వానితులుగా మోతే చక్రవర్తి గౌడ్, వెంకట్ గౌడ్ సైదుగోని, బట్టుపల్లి నరేష్ గౌడ్, ఈసీ మెంబర్గా రామాస్వామి గౌడ్, చెల్లాపురం వెంకట్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్ గౌడ్, శిరీష్ గౌడ్, భిక్కనూర్ సిద్ధా గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు ఉప్పల్ వాయి గోపి గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు తాటిపాముల నరస గౌడ్, మండలాల అధ్యక్షుడు నారా గౌడ్, నరస గౌడ్, పరిధిపేట రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు ఎంజీ వేణుగోపాల్ గౌడ్, రంగోల్ల మురళి గౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, రవికుమార్ గౌడ్, బొంబోతుల నరేష్ గౌడ్, శేఖర్ గౌడ్, ముత్యంపేట రామ గౌడ్, నందివాడ బాబాగౌడ్, పల్లె దేవేందర్ గౌడ్ లతోపాటు సుమారు 500 మంది గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వంగూరి భాగమ్మ 13వ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



భిక్కనూర్ మండల పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన టైమ్స్ ఆఫ్ వార్త జర్నలిస్ట్ వంగూరి వెంకటేష్ అమ్మ వంగూరి బాగమ్మ మరణించి 13 సంవత్సరాల సందర్భంగా 13వ వర్ధంతిని జరుపుకున్నారు. తండ్రి వంగూరి భూమయ్య రిటైర్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గడిచిన ఆశయాలు, జ్ఞాపకాలు మనసులో ప్రతిక్షణం ప్రతి దినం మిగులుతూనే ఉన్నాయని ఎల్లప్పుడూ చిరంజీవులై మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుమారులు సంతోష్ కుమార్, రాజకుమార్, భార్గవి, భానుప్రియ, ప్రవళిక, భవజ్ఞ, భవిష్య, సాయి చరణ్, కోడలు వరలక్ష్మి, అనూష పాల్గొన్నారు..

## గ్రామ గ్రామాన ఫిర్యాదుల బాక్స్




టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మండల కేంద్రంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బిజెపి నాయకులు ఫిర్యాదు పెట్టెను ఏర్పాటు చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి ఆదేశం మేరకు వాటిని ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లిఖిత పూర్వకంగా రాసి ఫిర్యాదు బాక్సులో వేయాలని గ్రామ బిజెపి నాయకులు సూచించారు. వాటిని వారానికి ఒక రోజు ఎమ్మెల్యే వెంకటనారాయణ రెడ్డి గ్రామంలో పర్యటించి ఫిర్యాదులను పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఇందులో భాగంగా పెద్ద మల్లారెడ్డి తోపాటు అన్ని గ్రామాలలో ఫిర్యాదు బాక్సులను ప్రధాన చౌరస్తాల వద్ద ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వెంకట్రామారెడ్డి తీసుకున్న నిర్ణయానికి మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామ అధ్యక్షుడు పంగసంజీవరెడ్డి. గొల్లిపర్తి రాజేందర్. మెట్టు స్వామి. బుడ్డ రవి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి స్వీకరణ గది మార్పు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

నేడు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని 25 నంబరు గదిలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి మార్పును గమనించి ప్రధాన సమావేశ మందిరంకు బదులుగా 25 నెంబరు గదిలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి తమ వినతులను అందజేయవలసినదిగా ఆయన సూచించారు. తిరిగి 12 వ తేదీ సోమవారం నుండి యదావిధిగా ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



టైమ్స్ ఆఫ్వార్త - బిక్కనూర్

మండలంలోని కాచపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గత ప్రభుత్వం గ్రామంలో 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. అట్టి సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శంకుస్థాపన చేశారు. అక్కడ ఉన్న శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయటాన్ని బిఆర్ఎస్ నాయకులు తెలుసుకున్నారు.

## టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం వాయిదా



**ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సోమవారం తేదీ 05-02-2024 జరగవలసి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా వెయ్యడం జరిగిందని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ పత్రిక ప్రకటనలో ఆదివారం తెలిపారు. త్వరలోనే మళ్లీ తేదీని ప్రకటిస్తామని ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త, నాయకులు గమనించాలని కోరారు

## బెల్ట్ షాపు మూసివేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మండలంలోని జంగంపల్లి గ్రామంలో కొనసాగుతున్న మద్యం బెల్ట్ షాప్ ను వెంటనే మూసివేయాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు వారు వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ.. బెల్ట్ షాప్ కొనసాగడం వల్ల ఎంతోమంది మద్యానికి బానిసై కుటుంబాలను రోడ్డు పాలు చేసుకుంటున్నారని తెలిపారు. దీనిపై వి డి సి తగు చర్య తీసుకోవాలన్నారు.

# సాహిత్యం మానవత్వానికి దారి దీపం



**మనశ్శాంతి కోవెల నవల ఆవిష్కరణ సభలో ఐఏఎస్ టి. చిరంజీవులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సాహిత్యం మానవత్వానికి దారి చూపుతోందని, మానవత్వం సాహిత్యానికి దోహదకారి అవుతుందని, ఒకదానికి ఒకటి విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉంటాయని తెలంగాణ ప్రభుత్వ పూర్వ కార్యదర్శి టి. చిరంజీవులు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ మద్దుకూరి సాయిబాబు రచించిన మనశ్శాంతి కోవెల నవల ఆవిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నవలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే గొప్ప సమాజ సేవకునిగా మంచి పేరు తెచ్చుకున్న సాయిబాబు తన ప్రవృత్తి అయిన సాహిత్య రంగంలో మానవత్వమే ఇతివృత్తిగా రచనలు సాగించడం అభినందనీయమని అన్నారు. ఈ రోజుల్లో ఆశయం పేరు చెప్పి ఎదిగే వాళ్ళు చాలా కనబడతారని, ఆశయం కోసం తన సాహిత్యాన్ని జీవితాన్ని సమర్పణం చేసుకొనే సాయిబాబు నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. మానవత్వం రక్త సంబంధానికి అతీదమని మనశ్శాంతి కోవెల నవల మనకు వివరిస్తుందని ఆయన తెలిపారు. సభలో " సాహిత్యం - మానవత్వం" అనే అంశంపై కీలక ఉపన్యాసం చేసిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరః మాట్లాడుతూ మానవతామూర్తులు సాహిత్యంలో రాణించిన సమాజంపై చెరగని ముద్ర వేసిన సాహితీవేత్తల గురించి ఆయన వివరించారు. ఆ కోవలో మన నిజామాబాద్ కవి, రచయిత సాయిబాబు ఉండడం ఎంతో గర్వకారణమని ప్రశంసించారు. సాహిత్య లక్ష్యం మానవత్వం అయినప్పుడు సమాజానికి అనేక సమస్యలు పరిష్కరింపబడుతాయని ఆయన అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ మానవతా దృష్టి హృదయంలో పుడుతుందని అది ఒక వెలుగుగా మారి జీవితాలను పునరుజ్జీవింప చేస్తుందన్నారు. సాయిబాబుతో పరిచయం ఈ అనుభూతిని, అనుభవాన్ని ఇవ్వడమే కాకుండా దృక్పథాన్ని అటువైపు మారుస్తుందని తెలిపారు. జిల్లా సాహిత్యంలో వైవిధ్యంగా మానవత్వమే ఇతివృత్తంగా ముందుకు సాగుతున్న వ్యక్తి సాయిబాబు అని అభినందించారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది ఐ. గోపాల్ శర్మ మాట్లాడుతూ సమాజంలో ఇంత అభివృద్ధి జరిగిందో అంత స్వార్థపరత్వం పెరిగిందని, దానిని అధిగమించడానికి సాయిబాబా లాంటి మానవత సిద్ధాంతంలో పనిచేసే వ్యక్తి ఎంతో అవసరమని అన్నారు. ప్రముఖ కవయిత్రి డాక్టర్ అమృత లత మాట్లాడుతూ చెప్పిన పనిని నిజాయితీగా చేయడంలో సాయిబాబు తనకు బాగా నచ్చాడని, అందుకే తన వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, నరాల సుధాకర్, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, త్రివేణి, తిరుమల శ్రీనివాస్ ఆర్య, కంకణాల రాజేశ్వర్, దారం గంగాధర్, సుమీల శర్మ, లక్ష్మి, తొగర్ల సురేష్, వరలక్ష్మి, మండల సుధా, హరిప్రియ, కవులు, రచయితలు, పలువురు సంఘ సేవకులు కళాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మద్దుకూరి సాయిబాబు ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఏ.వి మనసులను కరిగింపజేసింది. కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి, అనంతరం రచయిత డాక్టర్ మద్దుకూరి సాయిబాబును సభలో ఘనంగా సన్మానించారు.

## ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మోడల్ టీజీ సెట్ ఎంట్రెన్స్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సాయి కీర్తి జూనియర్ కళాశాల లో ఆదివారం ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వారిఆధ్వర్యంలో టీజీ సెట్ ఉచిత మోడల్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ సిఐ సంపంగి సత్యనారాయణ గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని, ఇలాంటి పోటీ పరీక్షలకు పిల్లలను పంపడం వల్ల వాళ్లలో రాత నైపుణ్యాలు పెంపొందుతాయని, ఇంటి దగ్గర ఉన్నప్పుడు మీ పిల్లలకు మొబైల్ ఇవ్వొద్దని, మొబైల్ ఎక్కువగా చూడటం, వీడియో గేమ్ లు ఆడటం వలన కంటి సమస్యలు, మానసిక రుగ్మతలు వచ్చే అవకాశం ఉంటుంది, తద్వారా పిల్లల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. అనంతరం మోడల్ టెస్ట్ లో ప్రతిభ కనపరిచినలక్ష్మి, అనూష, గీతికా, అనన్య, సాధ్వి లకు, బహుమతులు అందచేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ను, ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, రాజు, ఏఎస్ఆర్. ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, జిల్లా నాయకులు రొటే సాయిలు, ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి సాయి కుమార్, గోపాల్, లావణ్య, సాయిలు, సలీం, గోపాల్, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
05-02-2024



# ఆర్టీసీలో కార్మికులను కలుసుకుందాం..సమస్యలు తెలుసుకుందాం..



**కార్యక్రమానికి ఖమ్మం డిపోలో విశేష స్పందన**

**ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి**

**ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి**

**ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించాలి**

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,ఉప ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు,లింగమూర్తి డిమాండ్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఆర్టీసీ కార్మికులు తమ కోరుకున్న విధంగా కార్మిక వ్యతిరేక ప్రభుత్వం గద్దె దిగి కార్మిక సంక్షేమే తమ విధానమని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రభుత్వం అధికారులు రావడం పట్ల ఆర్టీసీ కార్మికులు సంతోషంగా ఉన్నారని, ఆర్టీసీ కార్మికుల సంతోషాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ఉప ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు ,లింగమూర్తి లు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కార్మికులను కలుసుకుందాం, సమస్యలు తెలుసుకుందాం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం డిపోకు విచ్చేసిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ఉప ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, లింగమూర్తి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు లకు ఖమ్మం డిపో ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ తరపున యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన విధానాన్ని, పరిష్కరించాలని డిమాండ్ చేసిన విధానాన్ని కార్మికులకు వీరాంజనేయులు, లింగమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టీసీ ఉద్యోగుల నుంచి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీకరించారు. ప్రధానంగా ఆర్టీసీలో కార్మిక సంఘాలు లేకపోవడంతో ఆర్టీసీ యాజమాన్యం, అధికారులు ఉద్యోగులు, కార్మికులపై విపరీతమైన పనిభారాలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యారేజీల్లో సరిపడ సిబ్బంది లేరని,స్పేర్స్ మరియు టూల్స్ సప్లై లేకపోవడంతో గ్యారేజి కార్మికులపై విపరీతమైన పనిభారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరోగ్యం బాగా లేక ఆర్టీసి హాస్పిటల్ కు వెళ్లి సిక్ చేయాలన్నా డిపో మేనేజరు కార్యాలయం నుండి సిఫార్సు లేఖ తీసుకెళ్లాలనడం మరింత బాధాకరమన్నారు. గ్యారేజీలో మెకానిక్ లకు చాలినంతమంది అసిస్టెంట్లను నియమించాలని, బస్సుల కండిషన్ మెరుగుపరచాలని, నూతనంగా వస్తున్న వాహనాలకు అనుగుణంగా మెకానికులకు శిక్షణ ఇప్పించాలని, ఖమ్మం నూతన బస్ స్టేషన్ మరియు పాత బస్టాండ్లలో సిబ్బందికి భోజనశాలను ఏర్పాటు చేయాలని,ఉద్యోగుల కుటుంబ అవసరాల మేరకు సెలవులను మంజూరు చేయాలని, అనారోగ్యంతో సిక్ చేసిన కాలానికి పూర్తి జీతం చెల్లించాలని,మహాలక్ష్మి టిక్కెట్లు ఇచ్చే సందర్భంలో వస్తున్న సమస్యలను పరిష్కరించాలన్నారు.పిల్లల పెళ్లిళ్లు చదువుల కోసం ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్) నుండి లోన్లకు అప్లై చేసుకున్నా వచ్చే అవకాశం లేదని, వెంటనే సిసిఎస్ లోన్లను మంజూరు చేయాలని, ఆర్థిక భారంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరల భారంతో కుటుంబ భారాన్ని మోయలేక ఇబ్బందులు పడుతున్నామని,తమకు వెంటనే వేతన సవరణలు అమలు చేసి తమ పిల్లల భవిష్యత్తు కోసం, చదువులు, పెళ్లిళ్ల కోసం ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న రెండు వేతన సవరణలు అమలు చేసి మాకు హార్థిక భరోసా కల్పించి సహకరించాలనే తమ విజ్ఞప్తిని యాజమాన్యానికి చేరవేయాలని వారు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకత్వాన్ని కోరుకున్నారు. మీ నుండి సేకరించిన సమస్యలు అన్నింటినీ ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని నాయకులు ఖమ్మం డిపో ఉద్యోగులకు తెలిపారు.పిబ్రవరి 16 జాతీయ సమ్మెను జయప్రదం చేయండి.ారత రవా ణారంగాన్ని నిర్వీర్యం చేసి మొత్తం రవాణారంగ కార్మికులను ఇబ్బందులకు గురిచేసే కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు ఫిబ్రవరి 16 వ తేదీన జరుగనున్న దేశవ్యాప్త సమ్మె లో ఆర్టీసీ కార్మికులు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ఉప ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, లింగమూర్తిలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు బాణాల రాంబాబు, పిట్టల సుధాకర్, ఖమ్మం డిపో అధ్యక్ష,కార్యదర్శులు పగిళ్లపల్లి నర్సింహారావు, గుగ్గిళ్ళ రోశయ్య రీజియన్,డిపో కమిటీల నాయకులు గుండు మాధవరావు, డి.సరిత, మాధవి,గుర్రం రామారావు, బుగ్గవీటి లింగమూర్తి, మీసాల రవి,ఆర్.వి.కుమార్, రామలక్ష్మి, ఎస్.రాములు, వెంకటేష్, కందికొండ నాగేశ్వరరావు, సిహెచ్.వీరయ్య, బొక్క నాగిరెడ్డి, ఎండి.గౌస్, ఎండి గౌస్ పాషా,జే. వెంకటేశ్వర్లు, మిర్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని లింగంపేట్ పోలీసు స్టేషన్లో నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై చైతన్య రెడ్డిని శాలువాతో ఆదివారం రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్ ఆధ్వర్యంలో సన్మానించారు.సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై ఇటీవల లింగంపేట్ పోలీసు స్టేషన్ లో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై చైతన్య రెడ్డిని వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మాజీ ఉపాధ్యక్షులు ఫతియొద్దీన్, మాజీ ఎంపీటీసీ యాదులు, రాష్ట్ర నాయని బ్రాహ్మణ సేవా సంఘ ఉపాధ్యక్షులు జొన్నల రాజు, పోల్కంపేట మాజీ సర్పంచ్ ఎల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ కలిసిన ఆర్ పి ఐ జిల్లా అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసిన ఆర్ పి ఐ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ బాబా కలిసారు. ఈ కార్యక్రమం లో గడ్డం సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిపెట్టె దొరకని హరీష్ రావు, పదవుల కోసం అమెరికా నుండి వచ్చిన కేటీఆర్

**- నోరు అదుపులో ఉంచుకోండి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఉద్యమంలో పనిచేసిన, ఉద్యమ నాయకులను, కార్యకర్తలను మోసం చేసి అధికారంలోకి వచ్చి, మోసపూరిత హామీలను ఇచ్చి నెరవేర్చని మీరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని ఆదివారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలోకి రావడానికి, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు జీవనభృతి, రైతులకు ఉచితంగా రసాయన ఎరువులు, వంటి మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, మీరిచ్చిన హామీలనే నెరవేర్చక ప్రజలను మోసం చేశారని, మోసపూరిత హామీలపై వివరణ ఇవ్వవలసిన బాధ్యత మీపై ఉందని, వాటిపై సమాధానం చెప్పకుండా, నిన్న, మొన్న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతూ, బావ బామ్మర్దులు అధికారం పోగానే మతిపోయి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరిస్తున్నామన్నారు. దమ్ముంటే నువ్వు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేవో చెప్పి, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే పద్ధతులు నేర్చుకో, సీఎం రేవంత్ రెడ్డి, ఏ ఎమ్మెల్యే అపాయింట్మెంట్ అడిగిన ఇస్తానని హుందాగా చెప్పారు. మీ నాన్న కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు, బావ బామ్మర్దులు, బావ చెల్లి తప్ప ఏ మంత్రికి కూడా అపాయింట్మెంట్ ఇవ్వని రోజులు గుర్తుకొస్తలేవా? మీరు ఇలాగే మాట్లాడితే, గతంలో గడీలకు తాళాలు వేసినట్లు, ఇప్పుడు కూడా మీ దొరల గడీలకు తాళాలు వేసి తెలంగాణ పొలిమేరలను దాటించే సమయం వస్తుంది తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## వచ్చే ఎన్నికల్లో 51 శాతం ఓట్లు సాధించడమే లక్ష్యం

**దీనికోసం అన్ని విభాగాల వారు క్షేత్రస్థాయిలో పనిచేయాలి**

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 51 శాతం ఓట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో రేపటి నుంచి ఈ నెల 8 వరకు పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం అభియాన్) కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 8 వరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతీ ఒక్కరు 24 గంటల పాటు శక్తి కేంద్ర ప్రముఖ్ నుంచి జాతీయ స్థాయి అధ్యక్షుని వరకు పల్లెల్లో, నగరాలలో పర్యటించనున్నారని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో 51% ఓట్లు సాధించడమే లక్ష్యంగా కార్యకర్తలను, పార్టీని పటిష్టం చేయడానికి ఈ పల్లెకు పోదాం అభియాన్ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గావ్ చలో అభియాన్ జిల్లా కన్వీనర్ స్వామి యాదవ్, జిల్లా కో కన్వీనర్ సందీప్ కుమార్, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీ నారాయన, జిల్లా మీడియా ఇంచార్జ్ జశ్వంత్, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా బాలికల జట్టుకు రాష్ట్రస్థాయి సాఫ్టాల్ ఛాంపియన్షిప్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈనెల 3,4 తేదీలలో మెదక్ జిల్లా తూప్రాన్ లో జరిగిన రాష్ట్ర జూనియర్ బాలికల సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ లో జిల్లా జట్టు అద్భుతమైన అటు తీరును ప్రదర్శించింది.వరుసవిజాలతో దూసుకెళ్లిన జిల్లా జట్టు సెమీఫైనల్ లో సిద్దిపేట్ జిల్లా జట్టుపై 2-0 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్ కు చేరింది.ఫైనల్ మ్యాచ్ లో ఆదిలాబాద్ జిల్లా జట్టు పై 7 - 0 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. దీంతో టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచింది.ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ చేతులమీదుగా ట్రోఫీని అందుకున్నారు. జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో విజయం సాధించడం పట్ల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగా మోహన్ హర్షం వ్యక్తం చేశారు. పతకాలు అందుకున్న క్రీడాకారులను, జట్టుకు కోచ్, మేనేజర్ గా వ్యవహరించిన నరేష్, సెంథిల్,సుజాతలను అభినందించారు. జిల్లా జట్టు ప్రతి సంవత్సరం వరస విజయాలతో దూసుకెళ్తున్న సందర్భంగా రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,ఉపాధ్యక్షుడు శోభన్ బాబు, అభిషేక్ గౌడ్, ఇండియా కోచ్ డాక్టర్ కృష్ణ, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ బద్దం లింగారెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె. సంగీత రావు,సాంఘిక సంక్షేమ విద్య సంస్థల నిజామాబాద్ జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. నీరజ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం సంయుక్త కార్య దర్శులు మర్కంటి సుజాత, చిప్ప నవీన్, సొప్పరి వినోద్ విజేతలుగా నిలిచిన జిల్లా జట్టను అభినందించి హర్షం చేశారు.

## ఫిబ్రవరి 7న బారాస బాన్సువాడ నియోజకవర్గం

**విస్తృత స్థాయి నాయకుల, కార్యకర్తల, సమావేశం**

టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఫిబ్రవరి 7, 2024 (బుధవారం) రోజున మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన, బాన్సువాడ పట్టణ శివారు కొల్లూరు రోడ్డు లోని ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు బారాస బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర యువ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు.ఎంపీపీలు, జడ్పిటిసిలు, మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఏఎంసి చైర్మన్లు, డైరెక్టర్లు, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, రైతు సమన్వయ సమితి జిల్లా, మండల, గ్రామ అధ్యక్షులు. బారాసపార్టీ మండల కన్వీనర్లు,గ్రామ శాఖల అధ్యక్షులు, బాన్సువాడ పట్టణ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పోచారం కుటుంబ సభ్యులను కోరారు.

## సిసి రోడ్ నిర్మాణం పనులను పరిశీలించిన రైతుబంధు మండల్ డైరెక్టర్ పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడి



టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో గలదుర్గమ్మ కాలనీలో సిసి రోడ్ పనులను ఆదివారం రైతుబంధు మండల్ డైరెక్టర్ పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. గల్లీలో ఇంటర్నల్ రోడ్స్ స్పెషల్ ఫండ్స్ ద్వారాసుమారు 10 లక్షల తో చేపట్టడం జరిగింది. పనులు నాణ్యతతో చేపట్టాలని కాంటాక్ట్ ను సూచించడం జరిగింది. పనిలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది .గల్లీలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తంచేయడంజరిగింది.ఈకార్యక్రమంలో షంషీర్ ఖాన్ ,తడకపల్లి సాయిలు,గాజులమహబూబ్ ,సయ్యద్ మంజూర్ . చిప్పశేఖర్, మంద కాశీరాం, జంగం సంగయ్య, మంగలి బాలరాజ్ ,చింతపండు కాశిరాం, మౌలానా, రఫిక్, డాక్టర్ అంజయ్య, రవి, కాంట్రాక్టర్ గంగాధర్ ,సతీష్ ,సంజీవులు, తదితరులు, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి షబీర్ ఆలీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

హైదరాబాద్ మహానగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారులుగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించడంతో బాన్సువాడ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయ కులతో కలిసి వెళ్లి పూలమాల,జ్ఞాపిక,శాలువాతో సన్మానించి అభినందనలు,శుభా కాంక్షలు,తెలియజేయడం జరిగింది.అనంతరం ఉమ్మడి నిజాంబాద్ జిల్లాల ఇన్చార్జ్ మంత్రి జూ పల్లి కృష్ణారావును సైతం కలిసి పూలమాల,శాలువాతో,సన్మానించి అభినందనలు,శుభా కాంక్షలు,తెలియజేశారు.ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
05-02-2024


## లయన్స్ క్లబ్ ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



**టైమ్స్ ఆఫ్ వార్తబాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో ఆదివారం హైదరాబాద్ యశోద మల్టీస్పెషల్టి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆప్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు బాన్సువాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి తెలిపారు. న్యూరో, ఆర్థో,కార్డియాక్ ,జనరల్ సంబంధిత డాక్టర్లు హేమంత్ కుమార్ చౌదరి,శీతాల్ కుమార్, జయకృష్ణలు విచ్చేసి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి,మందులను అందజేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో 45 మందికి ఈసీలు, 35 మందికి టుడి ఈ కోలు నిర్వహించారు. సుమారు 140 మంది రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆప్ బాన్సువాడ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి కార్యదర్శి కాచం శ్రీనివాస్ గుప్తా,కోశాధికారి బెజుగం వెంకటరమణ గుప్తా,తోపాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## 7న సబ్ జూనియర్ బాల బాలికల టవర్నమెంట్ కం సెలక్షన్స్

**నమోదుకు సంప్రదించాల్సిన నెంబర్లు 94403 55999, 99898 14410, 96180 88086**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న అండర్ 16 సబ్ జూనియర్ బాలబాలికల టవర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంద్యాల లింగయ్య తెలిపారు. ఈ నెలలో సూర్యాపేట జిల్లాలో సబ్ జూనియర్ అండర్ 16 ఇయర్స్ బాలబాలికల ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్ కు పంపే జిల్లా జట్టును ఈనెల 7వ తేదీన ముప్కాల్ గ్రామంలో టోర్నమెంట్ కం సెలక్షన్ చైతన్య నెహ్రూ యువజన సంఘం క్రీడా మైదానం ఒకరోజు టోర్నమెంట్ ద్వారా ఉత్తమ నిజామాబాద్ జిల్లా బాలబాలికల జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని నిజామాబాద్ జిల్లా కబడ్డీ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంద్యల లింగయ్య గారు తెలిపారు.క్రీడాకారులకు,వ్యాయామ ఉపాధ్యాయులకు ఉచిత భోజనము ఉంటుందని తెలిపారు.ఈ టోర్నమెంట్ కం సెలక్షన్లో పాల్గొని కబడ్డీ క్రీడను విజయ వంతం చేయాలని కోరారు కేవలం ఎంపిక కోసం వచ్చేవారు ఉదయం 9:30 గంటలకు క్రీడా మైదానానికి రావాలని,వారిని జట్లుగా విభజించి టోర్నమెంట్లో పాల్గొన టానికి అవ కాశం కల్పిస్తామని తెలిపారు.ఒక్కొక్క గ్రామానికి గాని,స్కూలుకు గాని ఒక జట్టుకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడా జట్లు ఈనెల 6వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్ ద్వారా జట్ల పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే బాలబాలికల వ్యక్తి గత శరీర బరువు 55 కిలోల లోపు ఉండాలన్నారు. ఇందులో పాల్గొని క్రీడాకారులు డేట్ 20.03.2008 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు.జట్ల పేర్లను నమోదు ఇతర వివ రాల కోసం ఏ.లింగయ్య జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి 9440355999,కే.గంగాధర్ 998 9814410,జైడి రాజ్‌కుమార్ 9618088086 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## 7 న ఖమ్మం లో "ప్రధాన మంత్రి విశ్వకర్మ" అవగాహన సదస్సు



**టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం**

ఈ నెల 7 (బుధవారం )న స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద గల టి.టి.డి.సి. సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ "ప్రధాన మంత్రి విశ్వకర్మ" అని పిలవబడే కొత్త పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం సాంప్రదాయం/అనంఘంటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారు చేయువారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యంగా వినియోగించుకోవడమని ఆయన అన్నారు. వృత్తి కళాకారులు, హస్తకళాకారులు సంపన్న సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, మరింత అభివృద్ధి చేయటం, వాటిపై అవగాహన పెంపొందేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహనా సదస్సులో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొంటారని, కమ్మరులు, స్వర్ణకారులు కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు మొదలైన వృత్తులలో నిమగ్నమై వున్న సాంప్రదాయ చేతివృత్తులవారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏఐటీయూసీలో చేరిన ఆటో ట్రాలీ డ్రైవర్లు




**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

బిఎంఎస్ సంఘానికి చెందిన ఆటో ట్రాలీ డ్రైవర్లు110 మంది ఏఐటీయూసీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ లోకి చేరడం జరిగింది ఈ సందర్భంగా వారికి కండువలు కప్పి ఆహ్వానించిన తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.చందు.ఈ సందర్భంగా నాగోల్ భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కన గల ఆటో వద్ద బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ సభలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఈ వెంకటేష్. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులైన కార్మికులు పెద్ద సంఖ్యలో ఏఐటీయూసీ లోకి తున్నారని వారన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం కేవలం ఏఐటీయూసీ మాత్రమేనని ఆయన అన్నారు స్వతంత్రం రాకపూర్వమే కార్మికులపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా సంఘాన్ని ఏర్పాటు చేసి కార్మికుల పక్షాన నిలబడి స్వతంత్ర పోరాటంలో పాల్గొని కీలకపాత్ర వహించడం జరిగిందనివారు అన్నారు 1962లో హైదరాబాదులో మొట్టమొదటి ఆటో యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అప్పటినుంచి ఇప్పటివరకు ఆటో మరియు ట్రాలీ,రిక్షా కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్నదని అన్నారు. ఏఐటీయూసీ లేకుండా ఎలాంటి పోరాటాలు జరగలేదని ఏ పోరాటానికైనా ఏఐటీయూసీ ముందుండి పోరాడుతుందని వారు అన్నారు.కొత్త కొత్త ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి కార్మిక సంఘాలు పెట్టి ఆ ప్రభుత్వం పోగానే ఆ సంఘాన్ని కూడా మూసేస్తున్నారని అన్నారు కొన్ని సంఘాలు ప్రభుత్వానికి తొత్తులుగా మారి పనిచేస్తున్నాయని అన్నారు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించలేని పక్షంలో తమ కాళ్ళ పైన నిలబడాలని ఉద్దేశంతో అప్పు సప్పుచేసి స్వయం ఉపాధి పొందాలని వాహనాలు కొనుక్కొని బ్రతుకుతుంటే ఆర్టీఏ అధికారులు ట్రాఫిక్ పోలీసులు వేస్తున్న అడ్డగోలు చలాన్లు మరియు ప్రవేట్ ఫైనాన్సర్ల వేధింపులకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాడుతుందని అన్నారు పని భారంతో కార్మికులు త్వరగా చేతకాకుండా రిటైర్డ్ అవుతున్నారని అందుకనే 50 సంవత్సరాలు నిండిన ఆటో ట్రాలీ మరియు ఆటో డ్రైవర్లకు గీత ,చేనేత, కార్మికుల వలె పెన్షన్ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారికి న్యాయం చేయాలని అన్నారు. ఆటో ట్రాలీ డ్రైవర్స్ సంపాదన లేక పెరుగుతున్న స్కూల్ ఫీజులు ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని వారన్నారు .అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా హిట్ అండ్ రన్ చట్టం ద్వారా డ్రైవర్లకు. తీవ్ర అన్యాయం జరుగుతుందని అందుకనే ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేయడం జరుగుతుందని ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మంది కార్మికులు పాల్గొంటున్నారని వారన్నారు ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే చందు .మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫైమీద ఏఐటీయూసి ఆటో యూనియన్ నాగోల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్. సేవియా నాయక్ ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ .మరియు పాషా,సహదా బేగం, ఆరెకంటి రాములు, కొమ్ము రాములు, వెంకటేష్. రాయుడు. ప్రమీల. మున్నా నాగరాజు. తోపాటు స్థానిక ఆటో యూనియన్ అధ్యక్షులు ఇ.సురేష్. ఉపాధ్యక్షులు బి .నాగేష్. కార్యదర్శి సంపత్ కుమార్. ప్రభాకర్ తో పాటు 150 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ముచ్చింతల్ లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి




**అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, ముచ్చింతల్ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. ఆ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెడి.రమేష్, పెద్దేటి జ్యోతిల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 77 సర్వే నెంబర్లో 5 ఎకరాల 32 గుంటల ప్రభుత్వ భూమి ఉందని, ఇందులో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు హామీ ఇచ్చారని తెలిపారు. 10 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్కరికి ఇళ్ల స్థలం ఇవ్వలేదన్నారు. ఒక ప్రైవేట్ వ్యక్తి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయగా గ్రామస్తులందరూ ఇది ప్రభుత్వ భూమి అని, మా గ్రామస్తులకు చెందాలని అడ్డుకున్నారన్నారు. దీంతో సబ్టేషన్ నిర్మాణం నిలిచిపోగా, ప్రస్తుతం అతనికే ఈ భూమిని అప్పగించేందుకు అధికార యంత్రాంగంతో సహా పాలకులు కూడా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గ్రామంలో మాత్రం అనేకమంది ఇళ్లస్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం తమ సంఘం ఆధ్వర్యంలో గతంలో నుండి పోరాటం చేస్తున్నామని, ఇతర ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జెడి.రమేష్ మాట్లాడుతూ 2015లో ముచింతల నుండి ఇనామ్ శేరి మీదుగా పాలమాకుల గ్రామానికి రోడ్డు వేసేందుకు అప్పటి రవాణా శాఖ మంత్రి శంకుస్థాపన చేసినప్పటికీ రోడ్డు పనులు జరగడం లేదన్నారు. రెండుసార్లు పనులు ప్రారంభించినప్పటికీ ఒక సంపన్న వర్గానికి చెందిన వ్యక్తి ఒత్తిడితో పనులు నిలిపివేశారని విమర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినప్పటికీ, ఇక్కడ ప్రభుత్వ స్థలం లేదన్న పేరుతో క్రీడా ప్రాంగణాన్ని నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని తప్పకుండా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై భవిష్యత్తులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జె.రఘు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శ్రీకాంత్, గ్రామస్తులు జెడి.యాదగిరి, శ్యామ్, యువ నాయకుడు యండి.సర్దార్, కె.పెద్ద చెంద్రయ్య, వెంకయ్య, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ జేమ్స్ ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ అవార్డ్స్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో రోటరీ ఎక్సలెంట్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ జేమ్స్ అధ్యక్షుడు భూలోకం విజయకాంత్ రావు మాట్లాడుతూ సమాజంలో ఉత్తమ సేవలు అందించిన వారిని ఎంపిక చేసి క్లబ్ తరఫున వారిని సన్మానించడంతో సమాజంలో మరింత స్ఫూర్తి కలుగుతుందన్నారు. ఈ అవార్డులను ప్రతి ఏడాది అందిస్తున్నామని అన్నారు. అవార్డు పొందిన వారు వారి వివరాలు వెల్లడించారు. అవార్డు గ్రహీతలలో మంచాల జ్ఞానేందర్ , కోటగిరి శ్రీనివాస్, కోరుడే హన్మాండ్లు అవార్డు గ్రహీతలుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు భూలోకం విజయ్ కాంత్ రావ్, కార్యదర్శి బంగారి వీరబ్రహ్మం, కోశాధికారి డాక్టర్ అనంత కులకర్ణి, ప్రాజెక్టు చైర్మన్ గౌరీ శంకర్, రావులపల్లి శ్రీనివాస్, కోటగిరి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు టి. సూర్యప్రకాష్, రంజిత్ సింగ్ ఠాకూర్, ఆర్. శ్రీనివాస్, గంజి రమేష్, దండు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా విస్తృత కమిటీ సమావేశాలకు హాజరైన చింతకాని మండల ఉపాధ్యాయులు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

ఆదివారం నాడు నేల కొండపల్లిలో జరిగిన ఖమ్మం జిల్లా విస్తృత కమిటీ సమావేశాలకు చింతకాని మండలం ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది.ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి అనేక తీర్మానాలు చేయడం జరిగింది.ప్రభుత్వ విద్యారంగ.బలోపేతానికి చేయవలసిన అనేక కార్యక్రమాల గురించి చేర్చిచటం జరిగింది. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని,కేజీబీవి ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలని గురుకుల ఉపాధ్యాయులకు పార్టీ స్కేల్సును ఇవ్వాలని,ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ విజ్ఞానపలు ఇవ్వటం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీలు మరియు సంఘాలతో చర్చించి త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో మండలం నుంచి చావా దుర్గ భవాని,ఉదారపు నాగేశ్వరరావు, తోటకూరి శ్రీనివాసరావు, వీరపనేని శ్రీనివాసరావు, సురేష్,రాయల శ్రీనివాసరావు ,సుధాకర్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
05-02-2024


# సమాజంలో స్త్రీలను గౌరవించుకోవడం భారత దేశ సంస్కృతి సంప్రదాయం

### అలాంటి విలువలకు ప్రాధాన్యతనిస్తూ కాపాడుకుంటూ వస్తున్నది బిజెపి

### మహిళా సాధికారత కేవలం బిజెపితోనే సాధ్యం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజంలో స్త్రీలను గౌరవించడం అనే సంస్కృతి సంప్రదాయాలు భారతదేశంలోనే ఉన్నాయని,ఆ విలువలను కాపాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ఇందూర్ పాటిదార్ భవన్ లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి వందన్ అభియాన్ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్త్రీ జాతి స్వేచ్ఛ,సమానత్వం వారి హక్కుల కోసం మహిళా సాధికారత కోసం అనాది కాలంగా ఎన్నో ఉద్యమాలు, అణచి వేతలు చూస్తూ వస్తున్నామని, మహిళా సాధికారత అంటే ఒక రోజు మహిళా దినోత్సవం అని పెట్టి ఆ రోజు వారిని గౌరవించి తరువాత వంటిల్లుకు పరిమితం చేయడం కాదని,నిజమైన మహిళా సాధికారత అంటే స్త్రీలు తమ హక్కులను,బాధ్యతలను తెలుసుకొని తనకున్న శక్తి ముక్తులను సమగ్రంగా ఆవిష్కరించుకొని, అందిన అన్ని అవకాశాలను వినియోగించుకొని తనకు తన కుటుంబానికి,సమాజానికి,దేశానికి,ప్రపంచానికి ఉపయోగ పడటమే నిజమైన మహిళా సాధికారత అని అన్నారు. అందులోనే భాగంగా విద్య,ఉపాధి,వైద్య కళ,సాహిత్య, క్రీడా,రాజకీయ ఇలా అన్ని రంగాలలో పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వలపై ఉంటుందని,స్త్రీ లను గౌరవించే ఏకైక దేశం మన భారత దేశం అని,ఈ దేశాన్ని కూడా అమ్మతో పోల్చుకొని భారత మాతగా పిలుచు కుంటాం అని,అలాంటి స్త్రీ ల ఆత్మగౌరవం కోసం, వాళ్ళ స్వేచ్ఛ,హక్కులను కాపాడటం కోసం,మహిళా సాధికారత కోసం బిజెపి పార్టీ పని చేస్తుందని ఆయన అన్నారు. బిజెపి మోడీ పరిపాలన వచ్చాక దేశంలో అనేక మార్పులు మనం చూస్తున్నామని, బిజెపి పార్టీ మహిళకు పెద్ద పీట వేసిందని, రాబోయే 2029 నాటికీ దేశంలో కాదు ప్రపంచంలోనే భారత దేశ మహిళలు బలమైన నారి శక్తిగా రూపొందుతారని, అందులోనే భాగంగా ఒక గిరిజన మహిళ ద్రౌపతి మూర్మ్ రాష్ట్ర పతి చేసిన ఘనత బిజెపి పార్టీదని అన్నారు. మహిళల సాధి కారతలో భాగంగా చట్టసభల్లో కూడా వారికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మహిళా రిజర్వేషన్ బిల్ తీసుకు రావడం జరిగిందని,స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్ళు గడుస్తున్న గతంలో ఎన్నోసార్లు ఈ బిల్ ప్రవేశపెట్టిన ఆమోదం పొందలేదని,కానీ బిజెపి పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో నారి శక్తి వందన్ అనే పేరుతో ఈ బిల్ ఆమోదం పొందిందని,ఈ ఘనత బిజెపి పార్టీ నరేంద్ర మోడీకె దక్కుతుందని అన్నారు.ఇలా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మహిళల సాధికారత కోసం తీసుకురావడం జరిగిందని,అందులోనే భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్,జన్ దన్ అకౌంట్స్,స్వచ్ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, ముద్ర లోన్స్,సుకన్య సమృద్ధి యోజన,పోషన్ మహా ఇలా అనేక సంక్షేమ పథకాలు మహిళల అభివృద్ధికి వారి సాధి కారాతకు పని చేస్తున్న పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ శక్తి అభియాన్ ఇంచార్జ్ ఆకుల విజయ, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,మహిళా మోర్చా పార్లమెంట్ ఇంచార్జ్ స్రవంతి రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ మహిళా శక్తి వందన్ అభియాన్ కో కన్వీనర్ భోగ శ్రావణి,అధ్యక్షురాలు ప్రవళిక,పల్లె గంగారెడ్డి,ప్రభారీ వెంకటరమణి,పెద్దోళ్ళ గంగారెడ్డి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండల వడ్డెర సంఘం అధ్యక్షులుగా కొంతం మధు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలో సిరి ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి వడ్డెర్ల ఐక్యత కమిటీలో భాగంగా వారి హక్కులను వారు మెరుగుపరచుకొనేందుకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో మండల అధ్యక్షులుగా కొంతం మధు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు కేటాయించిన బీసీఏ రిజర్వేషన్ ప్రకారం మనం అన్ని హక్కులను పొందాలని, వడ్డెర కులస్తులకు ఆసరా పెన్షన్ కోసం వయోపరిమితిని తగ్గించాలని మరియు అందరూ ఉన్నత చదువులు చదువుకోవాలని అందరూ ఐక్యతగా కలిసి ఉండాలని వడ్డెర కులస్తులం అందరం కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధించగలమని మరియు ఒడ్డరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు గారు జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు వరికుప్పల రాములు మరియు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఓర్సు వెంకన్న మండల కార్మిక సంఘం అధ్యక్షులు కోడిదల వెంకన్న మండల సోషల్ మీడియా అధ్యక్షులు కొంతం అశోక్ మండల ఉపాధ్యక్షులు ఓర్సు ఉపేందర్ వికలాంగుల అధ్యక్షులు కొంత వెంకన్న మరియు కొంతం ఎల్లయ్య ఓర్సు చంద్రయ్య ఆలకుంట్ల లక్ష్మయ్య శివరాత్రి విజయ్ కొంచెం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:

నాలుగవ రోజు ప్రత్యేక శీతాకాల శిబిరం పరిసరాల పరిశుభ్రత అంటూఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదివారం పాఠశాల ఆవరణ నుంచి ప్రారంభించి గ్రామంలో కొల్లూరు గ్రామంలో ప్రధాన వీధులను కూడా శుభ్రం చేశారు.పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు రాకుండా ఆరోగ్యం బాగుంటుంది.అంటూ విద్యార్థులు కొల్లూరు నాగారం గ్రామాల్లో ప్రత్యేక శీతాకాలం శిబిరం నాలుగో రోజు ఈ కార్యక్రమం నిర్వహించారు.సామాజిక సేవలో ప్రతి ఒక్కరు కూడా ఇంటి పరిసరాలు,మరుగుదొడ్లు అన్ని మంచిగా క్లీన్ గా ఉంచుకోవాలి పరిశుభ్రతను చాలా ఇంపార్టెంట్ అందుకని అందరు కూడా పరిశుభ్రంగా పరిశుభ్రత కోసం ప్రయత్నం చేద్దాం అంటూ విద్యార్థులు సేవ భావంతో ఈరోజు ఎన్ఎస్ఎస్ లో భాగంగా కొల్లూరు నాగారంలో ఈ కార్య క్రమం నిర్వహించారు.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల బాన్సువాడ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 యూనిటు ఆధ్వర్యంలో ఈ పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ కార్య క్రమంలో మద్ది గంగాధర్ ప్రోగ్రాం ఆఫీసర్,రమ్యశ్రీ అధ్యాపకులు,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.




# బ్యాంకింగ్ సేవలపై కళాజాతాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో చింతకాని కేంద్ర సహకార బ్యాంకు వారిచే నాబార్డ్ వారి సహాయంతో కళాజాతాలను నిర్వహించారు.బుర్రకథ రూపంలో నిర్వహించే ఈ కళాజాతాలలో నెట్ బ్యాంకింగ్ డిపాజిట్లు,గోల్డ్ లోన్లు,డిజిటల్ సేవలపై,కొత్త ఎకౌంట్లు చేరికపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చింతకాని కేంద్ర సహకార బ్యాంకు మేనేజర్ ఆర్ చైతన్య , నాగులవంచ సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు ,కేంద్ర సహకార బ్యాంకు సిబ్బంది హరీష్ కుమార్, లావణ్య, నాగేశ్వరరావు,త్రివేణి, పర్వతాలు,సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ ఆళ్ల శ్రీనివాసరావుపాల్గొన్నారు.

# వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించిన కొండ బాల, లింగాల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నేరేడు గ్రామానికి చెందిన ఆలస్యం వెంకయ్య చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ,మాజీ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు నన్నక గోపాలరావు, మండల టిడిపి అధ్యక్షులు నున్న తాజుద్దీన్ తదితరులు చిత్రపటానికి నివాళులర్పించారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులుగా రాంబాబు, రమేష్



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

చింతకాని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు గా రాంబాబు, రమేష్ ఎంపికైనారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలపై పోరాటాల ద్వారా సమస్యను పరిష్కరించుకుంటామని వారు తెలిపారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరుగుతుందని వారు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న తోటి చిన్ననాటి స్నేహితులు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడెం నివాసి వల్లపు మంగమ్మ గారు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. మృతి చెందారు. వారి కూతురి వల్లపు రేణుక గారి బాల్యమిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి,వారి చిత్రపటానికి పూలమాలవేసి,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి వంతుగా ఆర్థిక సాయంగా 11,500/- రూపాయలు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో ప్రభాకర్ సార్ బాల్య మిత్రులు ఉప్పుల రాజు,చాగంటి వినోద్, మల్లెపాక లెనిన్, వర్ధిల్లి రాము,ఆలకుంట్ల సంపత్,గణేష్,లింగరాజు ప్రశాంత్,సరిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ పోటీ పరీక్ష



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు గానూ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నామని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్, ఖమ్మం జిల్లా కో-ఆర్డినేటర్ దాసరి రమేష్ లు తెలిపారు.ఆదివారం ఖమ్మం నగరంలో గల గాయత్రి డిగ్రీ కళాశాలలో మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్,ఖమ్మం జిల్లా కో-ఆర్డినేటర్ దాసరి రమేష్ లు మాట్లాడుతూ.విద్యార్థుల్లోని ప్రతిభను వెలుగు తీయడమే కాకుండా పోటీ పరీక్షలకు ఈ అనుభవము ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.ఖమ్మంలో జరిగిన ఈ పరీక్షలకు సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుండి 874 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.ఈ పోటీ పరీక్షల నిర్వాహణ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ సభ్యులు చందావత్ మోహన్,బానోత్ ప్రసాద్,కమలాకర్,సైదా,నునావత్ సురేష్,కమలాకర్,మానస,రజిని, కవితలు విజయవంతగా నిర్వహించారన్నారు.ఈ పరీక్షల నిర్వహణకు వేదికను ఇచ్చి, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించిన గాయత్రి డిగ్రీ కాలేజీ చైర్మన్ సునీల్, వండర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ శశిధర్ రెడ్డిలకు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వాసవి క్లబ్ అధ్యక్షులకు శిక్షణ తరగతులు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధ్యక్షులు మరియు కార్యవర్గానికి ఒకరోజు శిక్షణా తరగతులు ఖమ్మంలోనే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లోని ఫంక్షన్ హాల్ లో గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు ఏవిఎస్ఎన్ గుప్తా విచ్చేసి సమాజానికి వాసవి క్లబ్ చేస్తున్న సేవలను కార్యవర్గానికి వివరించి ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరు అత్యుత్తమ సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు వేమిశెట్టి కిరణ్ కుమార్, క్యాబినెట్ సెక్రటరీ గోల రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్, రారా నరసింహారావు, గంగిశెట్టి గంగాధర్, జగదీష, కడవెండి శ్రీనివాస్,ేంగురు హనుమంతరావు, పోలిశెట్టి శ్రీ శివకుమార్ , ఎర్రం సుజాత, ధార మల్లికార్జునరావు, గెల్లా కృష్ణారావు, ఓలేటి బాబురావు, అత్తులూరి పురుషోత్తం, కడవెండి విశ్వనాథ్ గుప్తా , అల్రపల్లి రాధాకృష్ణ మరియు 49 క్లబ్బుల కార్యవర్గాలు పాల్గొనడం జరిగింది.

# బి ప్లస్ రక్తాన్ని ఇచ్చి ఆదుకున్న ప్రముఖ వ్యాపారవేత తాటి రామకృష్ణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్తుబాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో ఆదివారం హైదరాబాద్ యశోద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తుండగా మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి బి ప్లస్ రక్తం అవసరం ఉందని కోరగా బాన్సువాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త లయన్స్ క్లబ్ సభ్యుడు తాటి రామకృష్ణ గుప్తా విశాల హృదయంతో తన రక్తాన్ని ఇచ్చి సకాలంలో బాధితుని ఆదుకోవడంతో నైస్ క్లబ్ మంచి పేరు తీసుకువచ్చినందుకు లైన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి ఆయన ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన గొప్ప మనసున్న మారాజు

### మన ఎమ్మెల్యే శ్రీ మందుల సామెల్ గారు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం సంగెం గ్రామానికి చెందిన ఇరుగు ముత్తయ్య కుమార్తె ఇరుగు ఉష కిడ్నీ సమస్యతో ఇటీవల హైదరాబాద్ పట్టణంలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తుడంగా అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ₹2,50,000/-హా రెండు లక్షల యాభై వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ఈరోజు ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబానికి అంద జేశారు దీంతో వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మందుల సామెల్ గారికి రుణపడి ఉంటా మని తెలియజేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
05-02-2024


## మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిపుట్టిన రోజు

### బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గం స్థాయి కార్యకర్తల సన్నాహకసమావేశంవిజయవంతం కై ప్రత్యేక సమావేశం...




టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలో నీ పార్టీ కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాత బాలకృష్ణ గుప్తా అధ్యక్షతన ఆదివారం బాన్సువాడ నియోజక వర్గం అభివృద్ధి ప్రదాత, అందరి ప్రియతమ నాయకులు, మాజీ మంత్రి,మాజీ స్పీకర్ , పోచారం శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు ఈ నెల ఫిబ్రవరి 10 న ఉన్నందున పట్టణ, మండల, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నేతలతో పుట్టిన రోజు వేడుకల సందర్భంగా నిర్వహించ బోయే వివిధ కార్యక్రమాల గురించి నాయకులు కార్యకర్తల అభిప్రాయాలు సూచనలు తీసుకొని సార్ పుట్టిన రోజు ను గొప్పగా భారీ గా నిర్వహించడం కోసం అందరూ కలిసి కృషి చేయాలని కోరడం జరిగింది.అదే విధంగా ఈ నెల 7 వ తేదీన బాన్సువాడ పట్టణ కేంద్రంలో జరగబోయే బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గం స్థాయి కార్యకర్తల సమావేశం ను కూడా పట్టణం నుండి నియోజక వర్గం లోని అన్ని మండల లా నుండి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ తరలి రావాలని ఈ కార్యక్రమాన్ని కూడా అందరూ కలిసి సమన్వయం తో కృషి చేసి విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణ రెడ్డి , ఏఎంసి చైర్మెన్ ఎన్. నర్సింలు , మున్సిపల్ వైస్ చైర్మన్ జుబెర్ పట్టణ అధ్యక్షుడు పాత బాలకృష్ణ , మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్ , మాజీ ఎంపిపి సీనియర్ నాయకులు మొహమ్మద్ ఎజాజ్ బుడిమి సహకార సంఘం మాజీ అధ్యక్షులు పిట్ల శ్రీధర్,సీనియర్ నాయకులు ఖాయ్యూము నిషత్ ,కాష్షన్ బాబా గారు శాది ఖానా చైర్మెన్ వహాబ్,బోర్లము మాజీ సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి , సోమేశ్వర సర్పంచ్ పద్మ మోగులయ్య, పట్టన సెక్రెటరీ, కౌన్సిలర్ లింగం,కౌన్సిలర్ లు నార్ల నంద కిషోర్ ,హకీమ్,రఖ,సుగుణ కిరణ్ కుమార్ , సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ ఇలియాస్ అలీ,టౌ న్ మైనార్టీ అధ్యక్షులు యూసుఫ్,నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజవర్గం ప్రెస్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ నుండి ప్రెస్ ఇన్చార్జిగా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన కందుకూరిలక్ష్మయ్య కు బాధ్యతలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నియమిచారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే మందుల సామేలు సంబంధించిన ప్రతి కార్యక్రమం తుంగతుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రెస్ మిత్రులకు అందజేస్తమని, ఎమ్మెల్యే తన మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని చెప్పారు.

## హయత్ నగర్ బస్ కండక్టర్ పై దాడికి పాల్పడిన మహిళా అరెస్ట్

### కేసు దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించిన ఎల్బీనగర్ పోలీసులకు

### డిఎం జలగం విజయ్ అభినందనలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ డిపో 1 కు చెందిన బస్ కండక్టర్ గంగాధర్ విధి నిర్వహణలో ఉండగా గత నెల 25న చిల్లర విషయంలో ఓ మహిళా ప్రయాణికురాలు సదరు కండక్టర్ పై నానా బూతులు తిట్టడమే కాకుండా దాడికి పాల్పడిన సంగతి పాఠకులకు విధితమే. ఈ క్రమంలో హయత్ నగర్ డిపో 1 మేనేజర్ జలగం విజయ్ ఎల్ బి నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టిన ఎల్బీనగర్ పోలీసులు కండక్టర్ పై దాడికి పాల్పడిన మహిళను ఆదివారం అరెస్టు చేయడం జరిగింది.ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దయాకర్ రెడ్డి తెలిపిన సమాచారం మేరకు అంబర్ పేట్ కింగ్ ప్యాలెస్ హోటల్ సమీపంలో నివసించే సయ్యద్ సమీనా (28) విధి నిర్వహణలో ఉన్న బస్ కండక్టర్ పై దాడికి పాల్పడినట్లు హయత్ నగర్ డిపో 1 మేనేజర్ పెన్ డ్రైవ్‌లో ఉన్న వీడియో ఆధారంగా ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి ఆదివారం సదరు మహిళను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా హయత్ నగర్ డిపో వన్ మేనేజర్ జలగం విజయ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న కండక్టర్ పై మద్యం మత్తులో దాడికి పాల్పడిన కేసులో చురుకుగా వ్యవ హరించి నిందితురాలిని అరెస్టు చేసిన ఎల్బీనగర్ పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలియ జే శారు.చట్టానికి ఎవరు అతీతులు కాదని తప్పు చేస్తే చట్టం తన పని తను చేసుకోపోతుందని అన్నారు.విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులపై దాడులకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి ఒకరు మృతి చెందడం జరిగిందని బోధన్ రూరల్ ఎస్సై నాగ్ నాథ్ పేర్కొన్నారు. వివరాల ప్రకారం సాలూర మండలంలోని బిక్ నెల్లి గ్రామానికి చెందిన లాలపునూర్ సంతోష్ బోధన్ మండలం చిన్నమావంది నుండి తన సొంత గ్రామం బిక్నెల్లి గ్రామానికి బైక్ పై వెళుతుండగా కోప్పర్గ చిన్నమావంది రోడ్డు మధ్యలో వస్తున్న కారు అతని ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో లాలపునూర్ సంతోష్ అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగ్ నాథ్ తెలిపారు.

# పక్కదారి పడుతున్న గృహావసర సిలిండర్లు..

# 'డొమెస్టిక్'తో కమర్షియల్ దందా...!

### హెూటళ్లు, రెస్టారెంట్, టి పాయింట్, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లలో వినియోగం..


### బోధన్ కేంద్రంతో పాటు గ్రామాలలో ఇదే తీరు..

### తనిఖీలను మరిచిన సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్..



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్ నియోజకవర్గంలో 'డెమెస్టిక్' గ్యాస్ సిలిండర్ల దందా కమర్షియల్‌గా సాగుతోంది. గృహావసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌లు యథేచ్ఛగా పక్కదారి పడుతున్నాయి. ఈ వ్యాపారం ప్రధానంగా బోధన్ నగరంతో పాటు నవిపేట్, ఎడపల్లి, సాలురా, రెంజల్ మండల కేంద్రాల్లో కూడా జోరుగా నడుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా హెూటళ్లలో, రెస్టారెంట్, ఫాస్ట్‌ఫుడ్, టీ పాయింట్, టిఫిన్ సెంటర్‌లలో ఇంటి సిలిండర్‌లను దొంగచాటున వినియోగిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుండడంతో పాటు కొంత మంది ఏజెన్సీదారులకు తెరచాటున ఇదొక వ్యాపారంగా మారిపోయింది. అయితే డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా నిరంతరంగా తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇటీవల కాలంలో తనిఖీలు చేయడం మానేశారు. ఎప్పుడో ఒకసారి తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. హెూటళ్లు, టిపాయింట్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, ఇతర వ్యాపారాలకు కమర్షియల్ సిలిండర్‌లు మాత్రమే వినియోగించాలని ప్రభుత్వ నిబంధనలున్నాయి. అయితే చాలామట్టుకు ఆ నిబంధనలను పాటించడం లేదు. ఎందుకంటే 19 కిలోలు గల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ప్రసుతం రూ.2021 వరకు ఉంది. అదే గృహావసరాలకు వినియోగించే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 14.6 కిలోలు ఉండి దాని విలువ రూ.978.50 వరకు ఉంది. ఈ లెక్కన కమర్షియల్ సిలిండర్‌కు వెచ్చించే డబ్బులతో రెండు డొమెస్టిక్ సిలిందర్‌లు కొనుగోలు చేయవచ్చు. గ్యాస్ కూడా ఎక్కువగా వస్తుంది. దీంతో హెూటళ్లలో, టీపాయింట్,ఫాస్ట్‌ఫుడ్, హెూటళ్లు, రెస్టారెంట్, కేంద్రాల నిర్వాహకులు ఇది తప్పని తెలిసినా డొమెస్టిక్ గ్యాస్‌ను వినియోగించడానికి వక్ర మార్గాన్ని ఆచరిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీలను మచ్చిక చేసుకుని డొమెస్టిక్ సిలిండర్‌లను సబ్సిడీ లేకుండా కొనుగోలు చేస్తున్నారు. ఇటు గ్యాస్ ఏజెన్సీలకు కూడా ఒక్కో సిలిండర్‌పై రూ.200 వరకు లాభం రావడంతో 'డొమెస్టిక్' దందా 'మూడు పువ్వులు, ఆరు కాయలు'గా మారింది. ఇటు సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఏజెన్సీలతో మిలాఖత్ అయ్యారనే ఆరోపణలు న్నాయి. అందుకే వీరి డొమెస్టిక్ దందా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది.




నియోజకవర్గం అంతటా హెూటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, టిఫిన్ సెంటర్‌లు, ఇతర వ్యాపారాలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కమర్షియల్ సిలిండర్లు హెూటళ్ల సామర్థ్యం ఆధారంగా వారం ఒకటి నుంచి రెండు, మరి కొన్నింటిలో నెలకు ఐదు వరకు వినియోగం అవుతున్నాయి. ఒక కమర్షియల్ సిలిండర్‌పై వెళ్లదీయడం సాధ్యం కాని పని. ఈ సందర్భంగా డొమెస్టిక్ సిలిండర్‌లను అక్రమంగా వినియోగిస్తున్నారు. కార్లు, ఇతర వాహనాల్లో కూడా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌లు ఎక్కిస్తున్నారు. ఇలా బోధన్ నియోజకవర్గం వ్యాప్తంగా గృహావసరాలకు వినియోగించే సిలిండర్లు పక్కదారి పడుతున్నా అధికారులు మాత్రం 'మామూలు'గానే తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యవర్గ సభ్యునిగా శేఖర్ రెడ్డి

### నియామక పత్రం అందజేసిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యపేట జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఆత్మకూరు ఎస్ మండలం కందగట్ల గ్రామానికి చెందిన గోగుల శేఖర్ రెడ్డి నియమితులయ్యారు ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆదివారం ఆత్మకూరు మండలం కందగట్ల గ్రామంలో జరిగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆత్మకూర్ ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గోగుల శేఖర్ రెడ్డికి నియామక పత్రం అందజేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యమే లక్ష్యంగా ఏర్పడిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ను గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు సంఘం నాయకులు కృషి చేయాలని సంఘంలో నాయకులుగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేసి సంఘం బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన గోగుల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ గార్లకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ గార్లు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సూర్యాపేట జిల్లాలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంచాల వెంకటయ్య ఆరూరి బాబు నర్సిరెడ్డి లక్ష్మయ్య ఆంజన తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పద్మశాలి 16వ తర్ప సంఘం నూతన కార్యవర్గం

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాదు పద్మశాలి గౌతమ బుద్ధ వీధి తర్ప 16వ సంఘం నూతన అధ్యక్షుడు అవధూత రాములు అధ్యర్యంలో నిజామాబాదు నగర ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తాను మర్యాదపూర్వకంగా కలసి తన నూతన కార్యవర్గాన్ని పరిచయం చేసారు. ఎమ్మెల్యే నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకార్యాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ప్రతి సంఘ సభ్యుడికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సబ్బని రవి, ఉపాధ్యక్షుడు పెంటి దుర్గాదాస్, సహాయ కార్యదర్శులు బొద్దుల రామకృష్ణ, వల్లకాటి ప్రణీత్, గంజి రాజు పాల్గొన్నారు.

## పాదయాత్రగా శ్రీశైలానికి తరలిన శివ స్వాములు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణ, మండలానికి చెందిన శివ స్వాములు శ్రీ శైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిరంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోధన్ నుండి శ్రీ శైలానికి శివస్వా ములు భజన కీర్తనలతో యాత్ర ప్రారంభించారు. రామేశ్వరరావు, సుంకిని వీరేశం, శివలింగం, శివ, సాయి కిరణ్, సాయిలు, రమేష్ చారి, దమ్మ సాయిలు శివ స్వాములు పాదయాత్రలో ఉన్నారు.

## మల్లన్న ఆలయంలో గ్రామస్తుల ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

శ్రీ పద్మావతి మల్లన్న ఆలయంలో ప్రతి ఆదివారం పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు.ఈ సంధర్బంగా కాంగ్రెస్ నాయకులు టప్పా సాయిలు, సాయిరెడ్డి మాట్లాడుతూ ఊట్ పల్లి గ్రామం లో గల శ్రీ పద్మావతి మల్లన్న ఆలయ అభివృద్ధికి తమవంతు ప్రయత్నాలతో కృషి చేస్తున్నామన్నారు.ప్రతి సంవత్సరం సంక్రాంతి ముందు సట్టి అమావాస్యకు జరిగే మల్లన్న జాతరకు గతంలో కంటే ఈ సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు.గ్రామంలోని యువత భక్తి మార్గానికి అలవాటు పడటానికి తమ వంతు కృషిగా ప్రతి ఆదివారం మల్లన్న స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వ హిస్తున్నమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టప్పా సాయిలు కాంగ్రెస్ నాయకులు, చామకూర సాయిరెడ్డి, బల్లేపు నర్సయ్య,కారెగం పోతన్న,పూస రజిని దంపతులు,రాథోడ్ దేవిదాస్ దంపతులు,పండరి,నవీన్,కృష్ణా తదితరులు పాల్గోన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
05-02-2024


## కొమ్ము ఎల్లమ్మకు నివాళులర్పించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొమ్ము గోపాల్ సతీమణి కొమ్ము ఎల్లమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జాజిరెడ్డిగూడెం ఆరాధ్య ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఆకారపు శ్రీనివాస్‌ను ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వాణి శ్రీకాంత్ రాజ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్యఫౌండేషన్ రాష్ట్ర నాయకులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి, తుంగతుర్తి డివిజన్ నాయకులు గుగులోతు జైపాల్ నాయక్, జాజిరెడ్డిగూడెం మండల ఆరాధ్య ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్, జాజిరెడ్డిగూడెం మండల యూత్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్,మండల కార్యదర్శులు శిగ రవికుమార్,బండారి గిరిబాబు,మండల నాయకులు తాటిపాముల జలంధర్, చిన్నబోయిన శివ,బాల్నే ఉదయ్, శిగ శ్రీను,తుంగతుర్తి మండల అధ్యక్షులు అంబటి రాములు, పులివెందుల వెంకన్న,అంబటి ప్రసన్న, చంద్రశేఖర్, నాగు,వెంకటేష్, మహేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం


జాజిరెడ్డిగూడెం గ్రామంలో యాదవు ల ఆరాధ్య దైవమైన శ్రీ లింగ మంతుల స్వామి సౌడమ్మ గుడి దగ్గరికి సిసి రోడ్డు మంజూరు చేయాలని యాదవ కులస్తులందరూ కలిసి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న యాదవ సంఘ నాయకులు బొల్లం సైదులు నోముల నరేష్ పోలే బోయిన యాదయ్య, పాక వీరేష్,నోముల చంటి, కృష్ణమూర్తి,నోముల కాజా, ఎల్లంల కొమురెల్లి,ఎల్లంల పాపారావు, బట్టమేకల రాంమల్లు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామమందిర నమూనాను తయారు చేసిన మహిళ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగిన నేపథ్యంలో కళాకారులు తదితరులు తమతమ కళా నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. శ్రీరాముడు, సీతాదేవి, అయోధ్య రామాలయం ఇలా తమకు తోచిన నమూనాలను రూపొందిస్తూ రామయ్యపై భక్తిని చాటుకుంటున్నారు. తాజాగా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన ఉప్పు నవనీత పేపర్ అట్టలు,ధర్మకోల్, డ్రెస్ లకు ఉపయోగించే లేస్ లతో అయోధ్య రామాలయ నమూనాను రూపొందించారు. దీనికి తన భర్త ఉప్పు శ్రీనివాస్ సహాయ సహకారాలు అందించారని,తయారీకి 4రోజుల సమయం పట్టగా, 700 రూపాయలు ఖర్చైనట్లు ఆమె తెలిపారు.ఎవరికైనా అయోధ్య రామమందిర నమూనాలు కావాలనుకుంటే తాను తయారు చేసి ఇస్తానన్నారు.ఈసందర్భంగా ఆదివారం గ్రామస్తులు,యువకులు,బీజేపీ నాయకులు రామమందిర నమూనాను సందర్శించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వీరవత్ని రాజు, బీజేపీ జిల్లా నాయకుడు ఉప్పు సురేష్, రాము, మురళి, ప్రవీణ్, సాయిలు, రాజలింగం తదితరులు ఉన్నారు.

## గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించాలి

### సాధన కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యేకు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలో దుబ్బా ప్రాంతంలో నివసిస్తున్న గుడిసే వాసులకు మౌలిక వసతులు కల్పించాలని ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తకు వినతి పత్రం అందజేశారు. దుబ్బా ప్రాంతంలో సర్వేనెంబర్ 171, 172 లలో గల ప్రభుత్వ భూమిలో గత రెండు సంవత్సరాలుగా 300 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, అక్కడ విద్యుత్తు, త్రాగునీరు, సౌకర్యం లేక చీకట్లలో నివసిస్తున్నారన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, స్తంభాలు, ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కరెంటు మీటరు ఇవ్వాలని, తాగునీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ వాటర్ ట్యాంకర్ ను పంపించాలని కోరారు. ఇండ్ల పట్టాలు ఇప్పించి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు నా వంతు కృషి ఉంటుందని, త్వరలోనే అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ కన్వీనర్ మల్యాల గోవర్ధన్, కమిటీ సభ్యులు గట్ల గంగాధర్, శ్రీధర్, మునావార్, మీరా, రాంచందర్, జామీర్, రిహానా బేగం, అంజయ్య, గుడిసె వాసులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎంట్రన్స్ పరీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాలయాలలో ఇంటర్మీడియేట్ లో ప్రవేశాలకు జరిగిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రశాంతంగా జరిగిందని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. ఆదివారం సాంఘీక సంక్షేమ గురుకులాల విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రతిభా కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియేట్ బైపిసి, ఏంపిసి లో ప్రవేశాలకై జరిగిన ప్రవేశ పరీక్ష నిర్వహణ తీరును సదాశివనగర్ లోని మర్కల్ లో పరిశీలించారు. జిల్లాలోని 9 కేంద్రాలలో ప్రవేశ పరీక్షలు జరుగగా అంతా సజావుగా జరిగిందని ఆయన తెలిపారు.

### ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా...

## రాందేవ్ రావ్ అస్పత్రి ఆధ్వర్యంలో 5కె రన్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి రాందేవ్ రావ్ 5కే రన్ నిర్వహించారు. ఆదివారం ఆస్పత్రి ప్రాంగణం నుంచి మొదలుపెట్టిన ర్యాలీలో ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. క్యాన్సర్ నివారణల చర్యలో భాగంగా రాందేవ్ రావు ఆస్పత్రి ఓ ముందడుగు వేసింది. పాఠశాల విద్యార్థులతోపాటు ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి హెచ్ పి వి వాక్సిన్ ఉచితంగా అందజేస్తున్నారు. వ్యాక్సిన్ తో పాటు కిమోతెరపి సౌకర్యాన్ని కూడా ఆస్పత్రి వర్గాలు అందుబాటులో ఉంచాయి. దత్తత తీసుకున్న 8 పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థినిలకు ఉచితంగా వాక్సిన్ ను అందించడం జరిగిందని ఆస్పత్రి యాజమాన్యం విక్రమ్ దేవరావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణరావు వెల్లడించారు. మిగిలిన విద్యార్థులకు కూడా త్వరలోనే ఉచిత వ్యాక్సిన్ ను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఛాయాదేవి, సుధా సిన్హా, ప్రమోదిని లు మాట్లాడుతూ ముందస్తుగా హెచ్ పి వి వ్యాక్సిన్ ను అందజేయడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, థ్రోట్ క్యాన్సర్, రాకుండా నివారించవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో క్యాన్సర్ పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఫైవ్ కే రన్ నిర్వహించినట్లు రాందేవ్ రావ్ ఆస్పత్రి ఎం డి డాక్టర్ కమలాకర్, సీఈవో డాక్టర్ యోబు లు వెల్లడించారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఉచిత, తక్కువ ధరలకు అందిస్తున్న ప్రజలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు....

## జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో బీజేపీ అధ్యక్షుడు దినేశ్ కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన దినేష్ కులచారిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. సంఘం రాష్ట్ర కన్వీనర్ పోతన్కర్ లక్ష్మీ నారాయణ, జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు అధ్యక్షతన నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ.. కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, దీనికి తానే నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, ప్రపంచంలోని అతి పెద్ద పార్టీకి, జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని గర్వపడ్డారు. ఉన్నత స్థానాలకు చేరుకునేలా బీసీ నాయకులు పని చేయాలని దిశానిర్దేశం చేశారు. వేదిక ఏదైనా, సహచర బీసీ నాయకులు ఉన్నత స్థానాల్లో ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఉన్నతమైన ఆశయాలతో ముందుకు వెళుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దేశ ప్రధానిగా బీసీ బిడ్డ నరేంద్ర మోడీ ఉండటం తమందరికి గర్వకారణమన్నారు. రాజకీయ, సామాజిక చైతన్యంతోనే బీసీల అభ్యున్నతి జరుగుతుందని గుర్తు చేశారు. ఎందరో గొప్ప బీసీ నేతలు దేశంలో రాజ్యమేలారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వెనుకబడిన వర్గాలు ఇకనైనా మేల్కొని, ఉన్నత స్థానాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసి జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి నర్సయ్య, సంఘం ఉపాధ్యక్షుడు రామడుగు బాల కిషన్, రాష్ట్ర కార్యదర్శి సుజిత్ సింగ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, రాష్ట్ర నాయకులు హన్మంత్ రావు, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్, రాష్ట్ర నాయకులు సాయ గౌడ్, భాస్కర్, వినోద్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి లావణ్య, రాష్ట్ర నాయకురాలు తేలు సరిత, నగర అధ్యక్షుడు రతన్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రావు, శ్యాం, నాయకులు శివకుమార్, చింతకాయల రాజు, సురేష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు నవతే ప్రతాప్, కృష్ణ, అంబటి శ్రీనివాస్ గౌడ్, ఈరుముల శ్రీనివాస్, కస్తూరి కృష్ణ, చైతన్య చంద్ర, అమంద్ ప్రవీణ్, యోగేశ్వర్, హైమద్, సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## వ్యభిచారాలకు అడ్డగా మారుతున్న లాడ్జిలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

మైనర్ బాలికను బాన్సువాడ లోని లాడ్జికి తీసుకెళ్లి వ్యభిచారానికి ఆ యువకుడు పాల్పడినట్టు మనం వార్తల్లో చూసాము. అయితే లాడ్జిల్లో వ్యభిచారం జరుగుతున్న మహారాష్ట్ర కర్ణాటక మరి ఇతర రాష్ట్రాల నుండి ఎవరైనా వచ్చినా కనీసం ఆధార్ కార్డులు కూడా చూసుకోలేని పరిస్థితులో లాడ్జ్ యజమానులు ఉన్నారట. నిజామాబాద్ లో చిన్న పిల్లలను అరెస్టు చేసేవారు కూడా దిగినట్టు పుకార్లు వినబడుతున్నాయి. ఆ మూటలు కూడా లాడ్జిల్లో ఉండే అవకాశాలు ఉండొచ్చు? లాడ్జ్ యజమానులు డబ్బుకు ఆశపడి కక్కుర్తి తో ఇష్టానుసారం ఎవరికి పడితే వారికి లాడ్జిలు ఇస్తే రేపటినాడు జరగరాని సంఘటనలు జరిగితే దానికి బాధ్యులు లాడ్జి యజమానులేనని స్థానిక ప్రజలు స్పష్టం చేస్తున్నారు. కొందరు వ్యభిచారం చేసుకోవడానికి లాడ్జిలనే ఆసరాగా చేసుకుంటున్నారని నిత్యవసర పరిస్థితిలో తప్ప వేరే వారికి లాడ్జిలో రూములు కేటాయించవద్దని స్థానికులు కోరుతున్నారు. లాడ్జిలను వ్యభిచారం అడ్డగా మారుస్తున్న లాడ్జి యజమానుల పైన సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నేడు జార్ఖండ్‌లో బలపరీక్ష

**రాంచీ :** జార్ఖండ్ అసెంబ్లీలో నేడు (సోమవారం) జెఎంఎం సారథ్య ప్రభుత్వ బలపరీక్ష జరుగుతుంది. ఈ నేపథ్యంలో జెఎంఎం , భాగస్వామ్యపక్షాల ఎమ్మెల్యేలు హైదరాబాద్ శివార్లలోని రిసార్ట్ నుంచి రాంచీకి బయలుదేరారు. రాష్ట్రంలో ఇటీవలి పరిణామాల తరువాత సిఎంగా చంపాయ్ సోరెన్ ముఖ్యమంత్రిగా నియుక్తులు అయ్యారు. సభలో విశ్వాస తీర్మానం నేపథ్యంలో అధికార కూటమి ఎమ్మెల్యేలను హైదరాబాద్ రిసార్ట్‌కు తరలించారు. జెఎంఎం కూటమికి 81 మంది సభ్యుల అసెంబ్లీలో బలనిరూపణకు అవసరం అయిన సంఖ్యాబలం ఉంది. మొత్తం ఎమ్మెల్యేలు 81 కాగా ఇందులో ఒక్కస్థానం ఖాళీగా ఉంది. బలనిర్ధారణకు అవసరం అయిన సంఖ్యాబలం 41. ఈ దశలో మెజార్టీ మార్క్‌కు మించి ఈ కూటమికి ఐదుగురు ఎమ్మెల్యేల బలం ఉంది. జెఎంఎం, కాంగ్రెస్, ఆర్జెడి, సిపిఐ (ఎంఎల్)తో కూడిన కూటమిలో 46 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బిజెపి మిత్రపక్ష కూటమికి 29 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఏదో అనూహ్య పరిణామం లేదా నాటకీయ ఘటన జరిగితే తప్పితే బలపరీక్షలో ప్రస్తుత కూటమి సర్కారు సునాయాసంగా నెగ్గుతుందని భావిస్తున్నారు. అయితే చాలాకాలంగా ఒకరిద్దరు ఎమ్మెల్యేలు పార్టీ నాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. కానీ బలపరీక్షలో నెగ్గేందుకు పూర్తిస్థాయి సంఖ్యాబలం జెఎంఎంకు ఉందని స్పష్టం అయింది.

## కొమ్ము ఎల్లమ్మ ఆశయ సాధనకై కృషి చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కొమ్ము ఎల్లమ్మ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.ఆదివారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కొమ్ము ఎల్లమ్మ ప్రథమ వర్ధంతికి ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ... జాజిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతం కోసం కొమ్ము గోపాల్,కొమ్ము ఎల్లమ్మ చేసిన కృషి మరువలేనిదన్నారు.గ్రామంలో జరిగిన అనేక భూమి,కూలీ పోరాటాలలో భాగస్వాములు అయ్యారని గుర్తు చేశారు. చనిపోయేంత వరకు నీతిగా, నిజాయితీగా ఉంటూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎర్ర జెండా వీడకుండా కమ్యూనిస్టు ప్రమాణాలు పాటిస్తూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని అన్నారు.కొమ్ము గోపాల్, ఎల్లమ్మల మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటని నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలలో భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు ఆయన మండల పరిధిలోని అర్వపల్లిలో నిర్మాణం జరుగుతున్న వీర తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం భవన నిర్మాణ పనులను పరిశీలించారు.

### వడగళ్ల వాన వల్ల వరి పంట నష్టపోయిన రైతాంగానికి మంజూరైన నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలి

గత సంవత్సరం ఏప్రిల్ లో వచ్చిన వడగళ్ల వాన మూలంగా వరి పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన నష్ట పరిహారాన్ని వెంటనే ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఏప్రిల్ లో కురిసిన వడగళ్ల వాన మూలంగా మండలంలోని అనేక గ్రామాలలో 6000 ఎకరాలలో వరి పంట పూర్తిగా దెబ్బతిని మూడువేల మంది పైగా రైతులు పంట నష్టపోయారని దీని పై సిపిఎం పార్టీ రైతు సంఘం అనేక పోరాటాలు నిర్వహించడం ద్వారా అప్పటి ప్రభుత్వం సుమారు ఏడు కోట్ల రూపాయలను రైతాంగానికి మంజూరు చేసి 8 నెలలు కావస్తున్న మంజూరైన నష్టపరిహారం అందక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ వెంకటరావు స్పందించి వెంటనే రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు, కోట గోపి,సిపిఎం మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న, సంపతి వెంకన్న,శిగ శీను,శ్రీకాంత్,రవికుమార్, చెన్న బోయిన వీరయ్య,కొమ్ము విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మ విభూషనులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైటెక్ సిటీ, శిల్పకళావేదిక పద్మవిభూషణ గ్రహీతలు మాజీ ఉపరాష్ట్రపతి, మాజీ కేంద్ర మంత్రివర్యులు వెంకయ్య నాయవుడు, మెగాస్టార్ చిరంజీవి సన్మాన కార్యక్రమం లో భాగంగా ముఖ్యమంత్రి గౌరవనీయులు ఏనుముల రేవంత్ రెడ్డి కి పులగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జీవీర్...

TIMES OF VARTHA (05-02-24)ff_times of varha main (13-2).qxd 2/5/2024 6:13 AM Page 8



## హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బస్తి అధ్యక్షుడిగా మరోమారు ఎం .విఠల్ ఘన విజయం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ బస్తీ అధ్యక్షుడిగా మరో మారు మనోళ్ళ విఠల్ ఘన విజయం సాధించారు .ఆదివారం జరిగిన వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో మూడు ప్యానల్స్ పోటీ చేయగా మనోళ్ల విటల్ ప్యానెల్ నుంచి అధ్యక్షుడిగా సింహం గుర్తుపై పోటీ చేసిన ఎం విఠల్ ,సూర్యుని గుర్తుపై ప్రధాన కార్యదర్శిగా బి.విఠల్ గెలుపొందారు. అదే విధంగా రాము ప్యానెల్ నుంచి పోటీ చేసిన పి వీరేశం బుక్ గుర్తితో కోశాధికారిగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికార నిర్వహకులు రాములు, ఏక్నాథ్ , టిక్స్ శ్రీను గెలుపొందిన అభ్యర్థులకు విజయం పొందిన పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులు బస్తీలో భారీ ర్యాలీ నిర్వహించి ఓట్లు వేసిన బస్తి వాసులకు కృతజ్ఞతలు తెలిపారు . బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ఆదర్శవంతమైన బస్తిగా తయారు చేస్తానని అధ్యక్షుడిగా గెలుపొందిన విటల్ తో పాటుగా ఇతర సభ్యులు తెలియజేశారు. గెలుపొందిన అభ్యర్థులను బస్తి సీనియర్ నేతలు టి .నరసింహులు , వెంకటయ్య, గంధం ఎర్రన్న, నర్సింహ చారి, శంకర్, కాసిమ్, రాజేశ్వరి, జ్యోతి లలిత శ్రీనివాస్ రెడ్డి రజిత రమేష్ భాస్కర్ రావు ధర్మారావు మోసెస్ తో పాటుగా ఇతరులు పూలమాలలు వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామప్ప కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




హనుమకొండ ములుగు రోడ్ లో గల కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో రామప్ప జూనియర్ కళాశాల జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు తేజోత్సవ్ పేరుతో వీడ్కోలు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వచించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొని, మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో, అన్ని రంగాల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని, 2017లో 70 మంది విద్యార్థులతో ప్రస్థానం మొదలు పెట్టిన కలాశాల అనతి కాలంలోనే 700 మంది విద్యార్థులతో విరాజిల్లడం వారి కృషి కి నిదర్శనం అని అన్నారు. అథ్లెటిక్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ సారంగపాణి మాట్లాడుతూ ఈ ఆరు సంవత్సరాల్లోనే రామప్ప కళాశాల విద్యార్థులు 100ల సంఖ్యలో రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో స్పోర్ట్స్ లో సర్టిఫికెట్స్, పథకాలు సాధించడం హర్షనీయమని తెలిపారు. రామప్ప అకాడమీ చైర్మన్ ఐలి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలు ఆనందాన్ని కలిగిస్తున్నాయని, ఈ సంవత్సరం ఇంకా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షను తెలియచేసారు.

రామప్ప విద్యా సంస్థల చైర్మెన్ ఐలి నాగేశ్వర్ రావు, మచ్చిక లక్ష్మీనారాయణలు వారి విలువైన సూచనలను విద్యార్థులకు తెలియచేసారు. అనంతరం రామప్ప జూనియర్ కళాశాల డైరెక్టర్ ఐలి కర్ణాకర్, తేజస్విని మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ విద్యతోనే అనేక ప్రభుత్వ ఎచ్ సీఎల్ లాంటి ప్రఖ్యాత సంస్థల్లో ఉద్యోగాలు సాధిస్తుండటం, గత సంవత్సరంలో 125 కు పైగా ఉద్యోగాలు సాధించడం మన విద్యాసంస్థకి గర్వకారణమని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, రామప్ప కళాశాల అనునిత్యం పాటు పడుతుందనీ తెలిపారు. జోనల్ మేనేజర్ తాటికొండ పూర్ణచందర్ మాట్లాడుతూ రామప్ప కళాశాల ఒక కుటుంబం లాగా సమిష్టిగా విద్యార్థుల అభివృద్ధికి పాటు పడుతున్నందువల్లే ఇంతటి గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, విద్యార్థినిల నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలు, స్క్రిప్ట్ రూపంలో చేసిన నృత్యాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, ఫిజికల్ డైరెక్టర్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండలంలోని పలు సమస్యలపై ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ బోనకల్ మండల జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, హైదరాబాదు ప్రజా భవన్ లో కలవడం జరిగినది. కస్తూరిబా స్కూల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలపై, పంచాయతీ ఈ కంప్యూటర్స్ ఆపరేటర్లకు గల సమస్యలపై విన్నవించడం జరిగినది. దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

### ట్రాక్టర్ ట్రక్కు బోల్తా కూలీలకు గాయాలు




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని రైల్వే ఫ్లైఓవర్ పై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన యంగ్రాతి వెంకటేశ్వర్లు(39) తండ్రి తిరపయ్య అను వ్యక్తి మృతి చెందాడు.కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో వ్యవసాయ కూలీలు గాయపడ్డారు,వివరాల్లోకి వెళితే ఆదివారం సాయంత్రం ఆరుగంటల సమయంలో రైల్వే ఫ్లైఓవర్ పై రావినూతుల గ్రామానికి చెందిన ట్రాక్టర్ వ్యవసాయ కూలీలతో మల్కాపురం నుండి రావినూతల వస్తుండగా పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు వెంకటేష్ బోనకల్ వైపు నుండి రావినూతల వైపు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుని వెంకటేష్ మృతి చెందాడు.ట్రాక్టర్ క్రిందా బైక్ పై ఉన్న వ్యక్తి అదృుతప్పి పడిపోవడంతో తలకు, కాలికి తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ట్రాక్టర్ లో ఉన్న 12 మంది కూలీలకు గాయాలయ్యాయి.మృతదేహాన్ని పంచనామ నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడు వెంకటేష్ కు ఇద్దరు కొడుకులు ఉన్నారు.సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్సై బి సాయికుమార్, హెడ్ కానిస్టేబుల్ అద్దంకి ఆనంద్ తో కలిసి పరిశీలించారు.ప్రమాదం చోటు చేసుకున్న ట్రాక్టర్, ద్వి చక్ర వాహనాన్ని పోలీస్టేషన్ కు తరలించారు.ప్రమాద ఘటన సంబంధించి కారణాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ నుంచి గడల శ్రీనివాస రావు ఆసక్తి ఖమ్మం, సికింద్రాబాద్ నుంచి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తూ

### శుభాకాంక్షలు తెలియజేసిన కొండ దేవయ్య పటేల్, తెల్ల హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



డాక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మాజీ డైరెక్టర్, డాక్టర్ గడల శ్రీనివాస రావు. లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీకి ఆయన సిద్ధమయ్యారు. ఖమ్మం, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాలలో ఏదో ఒక టికెట్ను ఆయన ఆశిస్తున్నారు. ఆయన తరఫున ఈ రెండు సీట్లకు గాంధీ భవన్లో దరఖాస్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 60 స్థానాల్లో కొత్త అభ్య ర్థులను కాంగ్రెస్ నిలబెట్టింది. రాజకీయాలపై ఆసక్తి ఉన్న, ప్రజాసేవ చేయాలనే ఆకాంక్ష ఉన్న విద్యవంతులకు టికెట్లు ఇచ్చి ప్రోత్సాహించింది. 52 మంది కొత్తవారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలోనే ప్రజాసేవ, రాజకీయాలపై ఆసక్తి ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావు కాంగ్రెస్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. ఈ సందర్భంగా వారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ కలిసి శాలువా తో సత్కరించి, పుష్ప గుచ్చాన్న అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పద్మాలకు పౌర సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ. 25 లక్షల నగ దు బహుమతి ప్రభుత్వం తరఫున అందిస్తున్నామని, దీంతో పాటు ప్రతీ నెల పద్మశ్రీ అ వార్డు పొందిన కవులు, కళాకారులకు రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించడం ఒక బాధ్యతగా భావించి ఈ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇది రాజకీయాలకు అతీతమైన కార్యక్రమం అని, తెలుగువాళ్లు ఎక్కడ ఏ ప్రాంతంలో ఉన్నా వారంతా మన వారేనన్నారు. ఒక తెలుగు వాడిగా వెంకయ్య నాయుడు రాష్ట్రపతి స్థా యికి ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు మన మంతా ఏకమై ముందుకు సాగాలన్నారు. ఈ మేరకు శిల్పకళా వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పద్మ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం ఆదివా రం నిర్వహించింది. ముఖ్య అతిథిగా సిఎం రేవంత్ రెడ్డి హాజరైన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారితో పాటు పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు వెంకయ్య నాయుడు, సినీ నటుడు చిరంజీవి, పద్మా అవార్డు గ్రహీతలు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు. పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సినీ నటుడు చిరంజీవి సహా పురస్కారాలు అందుకున్న వారిని సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. పద్మశ్రీకి ఎంపికైన తెలంగాణ కళాకారులను ఆయన సత్కరించారు. పద్మశ్రీ అవార్డు దక్కిన వారికి రూ.25 లక్షలు బహుమానంగా ఇచ్చారు. వారికి ప్రతి నెలా రూ.25 వేల పింఛన్ అందిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించి కేంద్రం పద్మశ్రీ పురస్కారాలను ఇచ్చిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ వెంకయ్యను సన్మానించడం మనల్ని మనమే సన్మానించుకోవడం అన్నారు. ఢిల్లీ వెళ్లే తెలుగు రాజకీయ నేతలకు వెంకయ్య నాయుడు పెద్ద దిక్కు అని చెప్పారు. " ఢిల్లీ వెళ్లే తెలుగు రాజకీయ నేతలకు వెంకయ్యనాయుడు పెద్ద దిక్కు. ఆయన్ను సన్మానించడం, మనల్ని మనం సన్మానించుకోవడమే. చిరంజీవి పున్నమినాగులో ఏ స్థాయిలో నటించారో, సైరాలోనూ అదే స్థాయిలో నటించారు. ఇది రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం. పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించడం ఒక బాధ్యతగా భావించాం. తెలుగువాళ్లు ఎక్కడ ఏ ప్రాంతంలో ఉన్నా మనవారే. ఒక మంచి సంప్రదాయానికి పునాది వేసేందుకే ఈ కార్యక్రమం. ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలి. అవార్డు గ్రహీతలు ప్రభుత్వాన్ని అభినందించడమంటే, మన ప్రజా పాలనను అభినందించినట్లే. పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల నగదు బహుమతి ప్రభుత్వం తరపున అందిస్తున్నాం. దీంతో పాటు పద్మశ్రీ అవార్డు పొందిన కవులు, కళాకారులకు ప్రతి నెలా రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించాం." అని రేవంత్ రెడ్డి అన్నారు. అప్పట్లో జైపాల్రెడ్డి, వెంకయ్య జంటకవుల్లా ఉండేవారని, ప్రజల కోసం పరితపించేవారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రోడ్డుపై ప్రయాణించిన నేతల్లో దేశంలోనే వెంకయ్యది అగ్రస్థానం అన్నారు. వెంకయ్య నాయుడు రాష్ట్రపతి కావాలని ఆకాంక్షిస్తున్నాని చెప్పారు. ఇదే సమయంలో తెలంగాణ నుంచి పద్మ శ్రీ అవార్డులు గెలుచుకున్న వారిని సీఎం కొనియాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రజలంతా ఏకమై ముందుకు సాగాలని కోరారు. "పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించడం ఒక బాధ్యతగా భావించాం. ఇది రాజకీయాలకు అతీతమైన కార్యక్రమం. తెలుగువాళ్లు ఎక్కడ ఏ ప్రాంతంలో ఉన్నా మనవారే. ఒక మంచి సంప్రదాయానికి పునాది వేసేందుకే ఈ కార్యక్రమం. ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలి. అవార్డు గ్రహీతలు ప్రభుత్వాన్ని అభినందించడమంటే. మన ప్రజా పాలనను అభినందించినట్లే " అని రేవంత్ రెడ్డి అన్నారు.

## లాల్ కృష్ణ అడ్వానినకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం దేశానికే గర్వకారణం

### యాదాద్రి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి ఎల్ కే అద్వానీ కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం దేశానికే గర్వకారణమని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అద్వానీ 1960లో ఆర్గనైజర్ పత్రికలో జర్నలిస్ట్గా జన్సంఘ్ అధ్యక్షుడిగా, మురార్జీ దేశాయ్ ప్రభుత్వంలో సమాచార ప్రసార శాఖామంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా 1990 సోమనాథ్ నుంచి అయోధ్య వరకు రథయాత్ర నిర్వహించారని అన్నారు.1998 వాజపేయ్ మంత్రివర్గంలో హెూంమంత్రిగా 2002 ఉప ప్రధానమంత్రిగా 2008 "మై కంట్రీ, మై లైఫ్" పేరుతో స్వీయచరిత్రను విడుదల చేశాడని తెలిపారు. అయోధ్య రథయాత్ర అద్వానీ జీవితంలోనే కాదు దేశ రాజకీయాలనే మలుపు తిప్పిన సంఘటన అయోధ్య రథయాత్ర. సోమనాథ దేవాలయం నుంచి అయోధ్యకు రథయాత్ర చేసి అయోధ్యలో రామాలయాన్ని నిర్మించడానికి ప్రజల మద్దతు పొందడమే ఆశయంగా పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినమైన 1990, సెప్టెంబర్ 25న ప్రారంభమైందని అన్నారు. అయోధ్య రథయాత్ర బీహార్ సరిహద్దులో అప్పటి బీహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అద్వానీ రథయాత్రకు బ్రేక్ వేయడంతో ఆగిపోయిందని అన్నారు. 10 వేలు కిలోమీటర్ల రథయాత్ర చేసి అయోధ్య చేరుకోవాలని ప్రణాళిక వేసుకున్న రథయాత్ర ఆగిపోయినప్పటికీ అద్వానీ విశేష ప్రజాదరణను పొందారని తెలిపారు. 1991 లోక్సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ స్థానాల సంఖ్యను 120కు పెంచిన ఘనత అద్వానీదేనని 1992 డిసెంబర్ 6న అయోధ్యలో జరిగిన కరసేవ సంఘటనలో అద్వానీ అరెస్ట్ అయ్యారని ఆయన అన్నారు. మొట్టమొదటి సారిగా 1986లో అటల్ బిహారీ వాజపేయి నుంచి పార్టీ పగ్గాలు స్వీకరించి 1991 వరకు, రెండోసారి 1993 నుంచి 1998 వరకు పార్టీ అధిపతిగా పనిచేశారని తెలిపారు. అధ్యక్ష పదవీ కాలంలో పార్టీకి మెరుగైనస్థితిలోకి తీసుకొని వచ్చి భారతీయ జనతా పార్టీ 'ఉక్కుమనిషి'గా పేరుగాంచాడు. రామ జన్మభూమి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని. భారతరత్న ప్రకటించడంతో బీజేపీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోందని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా పద్మ విభూషణులకు ఘన సన్మానం



### పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలను సన్మానించడం ఒక బాధ్యతగా భావించాం : ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

### అవార్డు గ్రహితులకు శుభాకాంక్షలు తెలియ జేసిన..బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైటెక్ సిటీ, శిల్పకళావేదిక పద్మవిభూషణ గ్రహీతలు మాజీ ఉపరాష్ట్రపతి, మాజీ కేంద్ర మంత్రి వెంకయ్య నాయవుడు, మెగాస్టార్ చిరంజీవి సన్మాన కార్యక్రమం లో భాగంగా ముఖ్యమంత్రి గౌరవనీయులు ఏనుముల రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జీవీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించడం ఒక బాధ్యతగా భావించాం, ఇది రాజకీయాలకు అతీతమైన కార్యక్రమం అని,అవార్డు గ్రహీతలు ప్రభుత్వాన్ని అభినందించడమంటే, మన ప్రజా పాలనను అభినందించినట్లేనని భావిస్తున్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల నగదు బహుమతి ప్రభుత్వం తరపున అందిస్తామని, దీంతోపాటు ప్రతీ నెల పద్మశ్రీ అవార్డు పొందిన కవులు, కళాకారులకు రూ.25వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించాం చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు మనమంతా ఏకమై ముందుకు సాగాలని హితవుపలికారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేబినెట్ మంత్రులు,రాష్ట్ర నలుమూలలా నుండి కాంగ్రెస్ పార్టీఅభిమానులు, వివిధ నియోజకవర్గ బ్లాక్ ప్రెసిడెంట్స్,డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, సినీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
05-02-2024




## రండి తేల్చుకుందాం..!

(మొదటి పేజీ తరువాయి)..



క్యాబినేట్‌లో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 'అవసరమైతే ప్రాజెక్టుల పై శాసనసభ ఉమ్మడి సమావేశాలు నిర్వహిద్దాం. ప్రభుత్వం తరపున తాను, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతాం. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్ రావు ఎంత సేపయినా అసెంబ్లీలో మాట్లాడొచ్చు. ఒక్క నిమిషం కూడా మైక్ కట్ చేయం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే సమావేశాలకు తప్పకుండా రావాలి. డ్రామారావు(కేటీఆర్), హరీశ్‌రావు, కవితారావు అందరూ రావాలి. అవసరమైతే బట్టలు పట్టుకుని రండి. ఎవరు తెలంగాణను ముంచారో తేల్చుదాం. కాలునొప్పి, కంటి నొప్పి అని కేసీఆర్ డ్రామాలు చేయొద్దు. కేసీఆర్‌కు అధికారం పోయాక ఎక్కడ నొప్పి పుడుతుందో రాష్ట్ర ప్రజలకు తెలుసు. కేసీఆర్ తెలంగాణకు మరణ శాసనం రాశాడు. దాన్ని తిరగరాసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భగీరథ ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న వాదనలను కేంద్రప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదు. ఇప్పటి నుంచి ప్రతి సమావేశానికి వెళ్లి తమ వాదనలు వినిపిస్తాం. తెలంగాణ లంకె బిందెలాగా ఉండేది. కానీ కల్వకుంట్ల కుంటుంబం దోచుకొని మట్టి బిందెను పెట్టారు. అందుకే కేసీఆర్ కుటుంబాన్ని గజదొంగలంటారని' అని సీఎం వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్‌వి 420 హామీలు

(మొదటి పేజీ తరువాయి)..



చూసి జిల్లాల్లోని ప్రజలు మోసపోయారన్నారు. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు, కేవలం మాటల ప్రభుత్వమే అని తేలిపోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడే భాషను జనం చూసి అసహ్యించుకుంటున్నారని చెప్పారు. సీఎం హోదాలో ఉండి చిన్నా, పెద్దా తేడా లేకుండా కేసీఆర్ పట్ల ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, ఆయన లాగా తాము కూడా మాట్లాడగలమని, తిట్టగలమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తమ మంచికే వచ్చాయి అనుకుంటున్నట్టు చెప్పారు. చీకటి ఉంటేనే వెలుగు విలువ తెలుస్తుందని కాంగ్రెస్‌ను ఉద్దేశించి అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా చూపించినా సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఓటమిని జీర్ణించుకోలేక తమ కార్పొరేటర్లకు ఫోన్లు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును ఉద్దేశించి అన్నారు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని భరోసానిచ్చారు. మల్కాజిగిరి లోక్‌సభ టికెట్‌ను అధిష్టానం ఎవ్వరికి కేటాయించినా అందరూ కలిసి కట్టుగా పని చేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చామకూర భద్రారెడ్డి, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లోని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డిజిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెళ్లిపోతున్నాం క్షమించండి...

చదువులమ్మ ఒడిలో అసువులు బాసిన
విడదీయని బంధాలు
తనువులను చాలిస్తున్నాం..
తమ మృతదేహాలను ఒకే చోట సమాధి చేయండి
సూసైడ్ నోటులో వెల్లడి
సంచలనం సృష్టించిన
పదవ తరగతి విద్యార్థినుల జంట ఆత్మహత్యలు
సమగ్ర విచారణ కోసం డిమాండ్ చేసిన
కుటుంబ సభ్యులు
ఏరియా ఆసుపత్రి వద్ద అఖిలపక్షాల
నాయకుల భారీ ధర్నా
కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక
సహాయం అందించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం
చట్టం పరిధిలో సమగ్ర విచారణ జరిపిస్తాం
నిందితులను శిక్షిస్తాం
కుటుంబ సభ్యులకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు.
డబుల్ బెడ్ రూంలు ప్రకటించిన భువనగిరి
ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

> వెళ్ళిపోతున్నాం క్షమించండి..
> విద్యార్థుల ఆత్మహత్య ఘటనలో సూసైడ్ నోట్ లభ్యం
> భువనగిరిలోని ఎస్సీ గురుకుల హాస్టల్‌లో శనివారం రాత్రి ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో తాజాగా సూసైడ్ నోట్ లభ్యమైనది. మేము వెళ్ళిపోతున్నందుకు మమ్మల్ని క్షమించండి.. మేము చేయని తప్పుకు అందరూ మమ్మల్ని అంటుంటే ఆ మాటల్ని మేము తీసుకోలేకపోతున్నాం.. మమ్మల్ని శైలజ మేడం తప్ప ఎవరు నమ్మలేదు.. మేడంను ఎవరు అనడానికి లేదు. ఆఖరి కోరిక మేం చనిపోయాక మా ఇద్దరినీ ఒకే దగ్గర సమాధి చేయండి ఇట్లు భవ్య, వైష్ణవి అని అందులో పేర్కొన్నారు.



ఆత్మహత్య చేసుకున్న కోటి భావ్య, గాదె వైష్ణవి ఫైల్ ఫోటోలు




విలపిస్తున్న విద్యార్థుల కుటుంబ సభ్యులు



విద్యార్థినుల పార్థివ దేహాలు

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

నిరుపేద కుటుంబాలలో జన్మించిన భావ్య, వైష్ణవిలు స్టేషన్‌పూర్, నర్సంపేట వాసులు. ఉన్నత చదువుల కోసం వారి తల్లిదండ్రులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీచ్ మహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 3వ తరగతిలో 2015లో చేర్పించి ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంచారు. పాఠశాలలో చేరిన నాటి నుండే వారిఇరువురి కులాలు వేరైనా ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్నేహం భవిష్యత్తుకు పునాదువేసింది. వారి ఉజ్జల భవిష్యత్తుకు మొదటి మెట్టనైనా పదో తరగతి పరీక్షలు మరో నెల రోజుల్లో జరగనున్నాయి. గత 9 సంవత్సరాల స్నేహబంధాన్ని చూసి ఓర్వలేని విధికి వంచితులయ్యారేమో, వారి ఇరువురు వారు ఉండే గదిలోనే ఫ్యాన్లకూరేసుకొని చదువుల తల్లి ఒడిలో ఆఖరి శ్వాసలను విడిచిన సంఘటన భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి చోటుచేసుకుని సంచలనం రేపింది. అల్లారు ముద్దుగా పెంచిన కోటి భావ్య (15), గాదే వైష్ణవి (15) ల తల్లి దండ్రులు ప్రతి మూడవ ఆదివారం తమ కన్న కుసుమాలను చూసేందుకు వెంట తీసుకొచ్చిన వంటకాలను అల్లారుముద్దుగా తినిపించి మురిసిపోయే వారికి కడుపుకోత ఆ ఇద్దరు విద్యా ర్థులు మిగిల్చారు. విషాద సంఘటన తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు ఆదివారం భవానికి చేరుకొని చేస్తున్న రోదన లు చూపరుల హృదయాలను కదిలించేశాయి. వారి ఇద్దరి శవాలను ఒకే చోట పెట్టాలంటూ సూసైడ్ నోట్ రాసుకోవడం పట్ల అక్కడికి చేరుకున్న వారందరి గుండె పగిలి కళ్ళు చెమ్మగిల్లాయి, వారి శోధనలతో పరిసర ప్రాంతాలన్ని నిన్నంటాయి.



విద్యార్థినుల ఆత్మహత్యల సూసైడ్ నోట్

### సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్ పూర్, నర్సంపేటకు మృతుల కుటుంబాలు నివసించేవారు. కూలి నాలు చేసుకుంటూ బతుకుతెరువు కోసం గతంలో హైదరాబాద్ కు తరలిపోయారు. వారి పిల్లలను చదివించే ఆర్థిక స్థోమత లేక హైదరాబాద్ సమీపంలోని భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంచుతూ బీచ్ మహల్ల బాలికల ఉన్నత పాఠశాలలో మూడో తరగతిలో చేర్పించారు. గత ఏడు సంవత్సరాల క్రితం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని భువనగిరి బజార్ బంజారాహిల్స్ ప్రాంతంలోని సాయి కృప డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని మూడవ అంతస్తుకు మార్చారు. కోటి భావ్య, గాదె వైష్ణవి లు పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. బీచ్ మహాల్లా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉండటంతో వీరిరువురు ఆటోపై వచ్చి పోతుంటారు. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో వీరు ఇరువురు ఏడవ తరగతి విద్యార్థినులైన ప్రవళి, సాయి ప్రీతి, 9వ తరగతి హాస్టల్ విద్యార్థులైన అక్షిత, టెంపుల్ సాయి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారంటూ హాస్టల్ వార్డెన్, పిఈటి మేడంలతో ఫిర్యాదులు చేసినట్లు వార్డెన్ తెలిపారు. ఈ మేరకు తాను వారితో మాట్లాడి సర్ది చెప్పినట్లు తెలిపారు. అంతేగాక ఇరువురు మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు ఒకే బెడ్ రూమ్ లో ఉంటుంటారని ఒకే చోట స్టడీ చేసుకుంటూ ఉంటారని వార్డెన్, విద్యార్థినులు తెలిపారు. యథావిధిగా హాస్టల్లో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ అనంతరం 8.30 నిమిషాలకు విద్యార్థినులకు డిన్నర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వార్డెన్ శైలజ తెలిపారు. పిల్లలు భోజనం కోసం వారి రూముల నుండి వచ్చిపోతూ ఉంటున్న సమయంలో భావ్య వైష్ణవిలు కూడా భోజనం కోసం వస్తానని రూమ్ కి వెళ్లి మళ్లీ రాలేదని భోజనం అనంతరం వారి రూముల ముందు నుండి వెళ్తున్న విద్యార్థులలో వైష్ణవి భవ్య మృతదేహాలు ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారంటూ తెలియడంతో హాస్టల్ ఓనర్ ప్రవీణ్‌కు వాకబు చేసి అంబులెన్స్ కోసం 100కు డయల్ చేశారు. ఈలోగా రూమ్ కల్పన పగలగొట్టి ఇతరుల సహాయంతో మృతదేహాలను కిందికి దింపి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించామని వార్డెన్ శైలజ తెలిపారు. తమ హాస్టల్ కు ఉన్న గేట్ సెపరేట్ గా ఉంటుందని పిల్లల డిన్నర్ అయిపోయిన అనంతరం గేటుకు తాళం వేస్తామని వివరించారు. అదేవిధంగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆగమేఘాల మీద భువనగిరి సిఐ పోలీస్ బలగాలతో సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. మృతదేహాలను భువనగిరి ఏరియా ఆసుపత్రి మార్చురిలో భద్రపరిచారు. ఆదివారం ఉదయం ఈ సంఘటన తెలుసుకున్న వృద్ధులకు కుటుంబ సభ్యులు భువనగిరి ప్రభుత్వ బాలికల వసతి గృహానికి చేరుకున్నారు. ఉక్కుపచ్చులారని తమ కూతుళ్ల మృతదేహాలను చూసి బోరున విలపించారు. వారి రోదనలు మిన్నంటాయి. చూడటానికి వచ్చిన వారందరూ కంటతడి పెట్టుకుని దిగ్భ్రాంతికి గురయ్యారు. పరీక్షల సమయంలో వారు ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డారు విషయం తెలియక సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని నిలదీశారు. అఖిలపక్షాల ఆధ్వర్యంలో సాయి కృప డిగ్రీ కళాశాల ప్రాంగణం ముందు భారీ స్థాయిలో ధర్నా నిర్వహించారు. యాదవ కుల సంఘాల రాష్ట్ర నేతలు సంఘటన స్థలానికి చేసుకుని అమ్మాయిల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భువనగిరి ఏరియా ఆసుపత్రి ముందు హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

### సంఘటన స్థలాన్ని చేరుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



మృతుల కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

పదవ తరగతి విద్యార్థుల జంట ఆత్మహత్యల వార్తలను తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంఘం చేరుకున్నారు. ఎమ్మెల్యే వెంట యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్, భాస్కర్ రావు, ఎసిపి వెంకట్ రెడ్డి, భువనగిరి టౌన్, రూరల్, యాదగిరిగుట్ట సిఐలు. భువనగిరి తహసిల్దార్ తో పాటు భారీ పోలీస్ బలగాలతో చేరుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులతో పాటు అఖిలపక్ష నాయకులతో చర్చలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు కలిగిన విద్యార్థినులు ఆత్మహత్యలకు పాల్పడటం తనను కలవరపరిచిందని ఆవేదన వ్యక్తపరిచారు. రాత్రి ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్‌తో, డిసిపితో మాట్లాడిన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పిల్లలు పిల్లల మధ్య చోటు చేసుకున్న స్వల్ప మనస్పర్థలు కారణంగా క్షణిక ఆవేశానికి గురై ఆత్మహత్య చేసుకోవడం పరిష్కార మార్గం కాదని ఆవేదన వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గాక ఇరువురి కుటుంబ సభ్యులలో ఒక్కొక్కరికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పియడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతేగాక వారి స్వస్థలాలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ విషాద సంఘటనపై చట్టం పరిధిలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన పోలీస్ ప్రెస్ క్లబ్ క్రికెట్ మ్యాచ్

### క్రికెట్ మ్యాచ్ లో విజేతగా నిలిచిన పోలీస్ టీం

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండలంలోని పోలీస్,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని ఆల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద క్రికెట్ నిర్వహించడం జరిగింది. ఇరుజట్లు క్రికెట్లో పోటీ పడగా పోలీస్ టీం ప్రెస్ క్లబ్ పై విజయం సాధించింది.ఎస్సై సాయికుమార్ పోలీసు టీంకు కెప్టెన్ గా బోనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి కెప్టెన్ గా వ్యవహరించారు. ఇరు జట్ల క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా క్రికెట్ క్రీడలో పాల్గొనడం జరిగింది .ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ క్రీడలలో క్రికెట్ క్రీడలు పాల్గొన్న ప్రెస్ క్లబ్ సభ్యులకు తమ అభినందనలు తెలియజేస్తూ స్నేహపూర్వక వాతావరణం లో జరిగిన క్రీడలు ఎంతో ఆనందాన్నిచ్చాయని భవిష్యత్తులో కూడా పోలీస్ ప్రెస్ మధ్య స్నేహపూర్వక క్రీడలు నిర్వహించు కుందామని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ మండలంలో తొలిసారిగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరంగా ఉందనీ అన్నారు.క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి ఉల్లాసాన్నిస్తాయని అన్నారు.ఈ క్రికెట్ టోర్నమెంట్లో మధిర రూరల్ ఎస్సై మహమ్మద్ రఫీ ,హెడ్ కానిస్టేబుల్ అద్దంకి ఆనంద్, చంద్రశేఖర్, స్టేషన్ పోలీస్ సిబ్బంది, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు కందుల పాపారావు మరీ వీరబాబు తోటకూర వెంకటేశ్వర్లు గ్రామ యూత్ పాల్గొని వీక్షించడం జరిగింది. పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మార్క్ మార్పులు

రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ
వాహనాల రిజిస్ట్రేషన్లలో టిఎస్ స్థానంలో ఇక నుంచి టిజి
తెలంగాణ తల్లి విగ్రహం, చిహ్నంలో మార్పులు, చేర్పులు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమో దం తెలిపారు. అందులో భాగంగా ఈనెల 8వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ప్రముఖ కవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్రగేయంగా ఖరారు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు చే యాలని మంత్రివర్గం నిర్ణయించింది. వీటితో పాటు వాహనాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ప్ర స్తుతం ఉన్న టిఎస్‌ను టిజిగా మార్చాలని, ఆరు గ్యారంటీల అమలుపై సుదీర్ఘంగా చర్చించడం తో పాటు అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి, కులగణనకు సైతం మంత్రివర్గం ఆమో దం తెలిపింది. హైకోర్టుకు 100 ఎకరాల స్థలం ఇవ్వాలని, సత్ ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాబిక్ష పెట్టే విషయంలో తగిన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు మంత్రివర్గం సూచించింది. రూ.500ల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్‌ల లోపు ఉచిత విద్యుత్ స్కీం పథకాల అమలతో పాటు కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు, 65 ఐటీఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సుమారు మూడున్నర గంటలపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ సమావేశం అనంతరం మం త్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 14కోట్ల 25 లక్షల మహిళలు ఇప్పటివరకు ఆర్ టిసిలో ప్రయాణించారని ఆయన తెలిపారు. అ భయహస్తం ఆరుగ్యారంటీల అమల్లో భాగంగా ప్రభుత్వం వచ్చిన 36 గంటల్లోనే రెండు పథకాలను అమలు చేశామన్నారు. ఇందిరమ్మ రా జ్యం కావాలని కలలుకన్న ప్రజల నమ్మకాన్ని ఈ ప్రభుత్వం వమ్ము చేయదన్నారు. మరో రెం డు గ్యారంటీలను అమలును అసెంబ్లీలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తెలంగాణను రూపొందించుకుంటామని ఆయన పేర్కొన్నారు. గత పాలనలో రాజరిక పోకడలు తప్ప, ప్రజాస్వామ్యం కనిపించలేదని ఆయన ఆరోపించారు. రాజరిక పాలన గుర్తులు లేకుండా మన ప్రాంతం, ప్రజ లు ప్రతిబింబించేలా కొత్త చిహ్నం రూపకల్పన చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. దీనికోసం కళాకారుల నుంచి ప్రతిపాదన లు తీసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. మాజీ సిఎం కెసిఆర్ పదేళ్లలో ఏమీ ఒరగబెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066